స్వేచ్ఛ దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
గురువారం | 7 | నవంబర్ | 2024 | పేజీలు : 20


## మెడికల్ సీట్లు సాధించిన హోంగార్డ్స్ పిల్లలకు ట్యాబ్ పంపిణీ

అభినంధించిన పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా




2లో



# సమగ్ర సర్వే షురూ

హౌస్ స్టిక్కరింగ్ ప్రక్రియను పర్యవేక్షించిన కలెక్టర్లు

పలు గ్రామాల్లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పరిశీలించిన కలెక్టర్లు

ఇంటింటి కుటుంబ సర్వేకు యంత్రాంగం





సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, నవంబర్ 06, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఉమ్మ డి జిల్లాలో బుధవారం ప్రారంభమైంది. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా ఉమ్మడి జి ల్లాల కలెక్టర్లు గృహాల గుర్తింపు, స్టిక్కరింగ్ ప్రక్రియను పర్యవేక్షించి, పలు గ్రామాల్లో సమగ్ర ఇం టింటి కుటుంబ సర్వేను పరిశీలించారు. పలు సూచనలు చేశారు. సర్వే చేస్తున్న ఇంటికి వెళ్లిన కలెక్టర్లు కుటుంబ సభ్యుల వివరాలు పక్కగా నమోదు చేస్తున్నారా అని పరిశీలించారు. సర్వే అయిన ప్రతి మిగతా 2లో..



# రెండో రాజధానిగా వరంగల్

వరంగల్ నగర అభివృద్ధికి ప్రత్యేక చొరవ

త్వరలోనే సాకారం కానున్న మామునూర్ ఎయిర్ పోర్ట్

వరంగల్ నగరానికి సంబంధించి రెండు రైల్వే లైన్లు

సైనిక స్కూల్ ఏర్పాటుకు చర్యలు... మారనున్న వరంగల్ రూపు రేఖలు

త్వరలో వరంగల్ అభివృద్ధి పనులను ప్రారంభించనున్న సీఎం రేవంత్ రెడ్డి

2లో

## వైభవంగా పంచకూట శివాలయం మహాదేవ స్వామి పున: ప్రతిష్ఠా మహోత్సవం

అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు

ఇనగాల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాదం



7లో



7లో

## స్కాలర్షిప్ ప్రభుత్వం భిక్ష కాదు - విద్యార్థుల హక్కు

ఏబివిపి హనుమకొండ జిల్లా ఆధ్వర్యంలో రాస్తారోకో

పాల్గొన్న ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యులు మాచర్ల రాంబాబు




## మెడికల్ సీట్లు సాధించిన హోంగార్డ్స్ పిల్లలకు ట్యాబ్ పంపిణీ

### అభినంధించిన పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా



వరంగల్ క్రైమ్, నవంబర్ 6, సూర్య న్యూస్: మెడికల్ సీటు సాధించిన హోంగార్డ్స్ పిల్లలకు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా చేతుల మీదుగా ట్యాబ్లను అందచేశారు. వైద్య విద్యకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనరేట్లో హోంగార్డ్స్ విధులు నిర్వహిస్తున్న చంద్రశేఖర్ కుమార్తె మీనాక్షీ నార్కట్ పల్లి కామినేని మెడికల్ కళాశాలో కన్వీనర్ కోటాలో సీటు సాధించగా, మరో హోంగార్డ్ కుమార స్వామి కుమారుడు దేవిద్రాజ్ నల్లగొండలో ప్రభుత్వ మెడికల్ కళాశాలో మెడిసన్ సీటును సాధించారు. ఈ సందర్భంగా మెడికల్ సీట్లు సాధించిన చిన్నారులను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అభినందించడంతో పాటు, సిబ్బంది పిల్లలను మరింత ప్రోత్సహించడం కోసం మెడికల్ సీటు సాధించిన హోంగార్డ్స్ పిల్లలకు ట్యాబ్లను అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పని ఒత్తిళ్లు ఎన్ని ఉన్న తమ పిల్లల చదువు విషయంలో పోలీస్ సిబ్బంది వెనకంజ వేయడం లేదని తెలిపారు. తమ పిల్లల భవిష్యత్తు కోసం పోలీస్ సిబ్బంది చేస్తున్న కృషి అభినందనీయమని, పోలీస్ సిబ్బంది పిల్లలు మెడిసన్తో పాటు ఇతర ఉన్నత విద్యను అభ్యసించడం తనకు సంతోషాన్ని కలిగిస్తుందని పేర్కొన్నారు. నేటి తరం విద్యార్థులు సెల్ఫోన్లను పక్కకు పెట్టి చదివితే అనుకున్న లక్ష్యాలను సాధించడం సులభమని పోలీస్ కమిషనర్ తెలిపారు. కార్యక్రమములో పోలీస్ సంక్షేమ అధికారి ఆర్.ఐ సతీష్ తదితరులు పాల్గోన్నారు.

# సమగ్ర సర్వే షురూ

మొదటి పేజీ తరువాయి..

ఇంటి గోడ పైన ఖచ్చితంగా స్టిక్కర్ అంటించాలని అధికారులకు తెలిపారు. పత్రంలో ఉన్న ప్రశ్నలను సరిగ్గా నింపుతున్నారా లేదా అని ఫామ్ లను తీసుకొని కలెక్టర్లు స్వయంగా పరిశీలించారు. ప్రతి ఇంటిలోని ప్రజలతో మర్యాద పూర్వకంగా వ్యవహరిస్తూ ఓపికతో ప్రతి కుటుంబం నుండి స్పష్టత కలిగిన సమాధానాలను సేకరించాలని, సర్వే జరుగుతున్న సమయంలో కుటుంబ యజమానికి వారి వద్ద నుంచి సేకరించే సమాచారం గోప్యంగా ఉంచడం జరుగుతుందని వారికి అర్థం అయ్యే విధంగా తెలుపాలని సూచించారు. నింపిన షెడ్యూల్ ఫారం జాగ్రత్తగా భద్రపరచాలని, డేటా ఇతరులతో ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోకూడదని సూచించారు. సామా జిక , ఆర్థిక, విద్య, ఉపాధి , రాజకీయ, కల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే మొదటి దశలో బుధవారం నుండి ఈనెల 8 వరకు ఇండ్లను సం దర్శించి ఇండ్ల జాబితాను రూపొందించడం జరుగుతుందని, రెండవ దశలో ఈనెల 9వ తేది నుండి సర్వే చేసి ప్రతి కుటుంబం యొక్క సమగ్ర సమా చారాన్ని సమగ్ర సర్వే షెడ్యూల్ ద్వారా సేకరిస్తారని తెలిపారు. సమగ్ర కుటుంబ సర్వేలో ఎన్యుమరేటర్లకు ప్రజలు సహకరించాలని కలెక్టర్లు కోరారు.

# రెండో రాజధానిగా వరంగల్

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, నవంబర్ 06, రాష్టండాలో రెండో పెద్ద నగరమైన వరంగల్ ను రెండో రాజధానిగా తీర్చిదిద్దాలనే ఉద్దశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారని వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజులు అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎంపి డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ దశాబ్దాల ఎయిర్ పోర్ట్ కల త్వరలోనే సాకారం కానుందని చెప్పారు. కార్గో విమానాల రాకపోకలకు ఎయిర్ పోర్ట్ ఏర్పాటుకు కావలసిన 950 ఎకరాలకు గాను ఇప్పటి వరకు 693 ఎకరాలు కేంద్ర విమానయాన సంస్థ ఆధీనంలో ఉందని, మిగిలిన 253ఎకరాల భూమిని సేకరించేందుకు ప్రయాత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. ఎయిర్ పోర్ట్ కు భూసేకరణ పూర్తయితే పనులు ప్రారంభం కానున్నాయన్నారు. వరంగల్ నగరానికి రెండు రైల్వే లైన్లు వస్తున్నాయని, నష్కల్ నుండి హసన్పర్తి వరకు, నష్కల్ నుండి చింతలపల్లి వరకు రైల్వే మార్గాలు వస్తున్నాయని చెప్పారు. ఇప్పటికే నష్కల్ నుండి హసన్ పర్తి రైల్వే మార్గానికి రైల్వే బోర్డు ఆమోదం లభించిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులకు ఉపయోగపడే విధంగా వెల్నెస్ సెంటర్ మంజూరైనట్లు చెప్పారు. వెల్ నెస్ సెంటర్, కోచ్ ఫ్యాక్టరీ పురావస్తు తదితర అంశాలు ఉన్నాయని పేర్కొన్నారు. త్వరలో వరంగల్ నగరంలోని అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారని పేర్కొన్నారు. వరంగల్ లో సైనిక్ స్కూల్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత వరంగల్ మహా నగర అభివృద్ధి కొరకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో వరంగల్ నగరానికి వరాల జల్లులు కురిపించబోతున్నారని తెలిపారు.భద్రకాళి చెరువు పూర్తి స్థాయిలో మంచినీటి కేంద్రంగా మార్చాలని ప్రభుత్వం దృష్టి సారించిందని గుర్తు చేశారు. భద్రకాళి మాడ విధుల అభివృద్ధి నాలాల విస్తీర్ణం ,కాజీపేట ఆర్ఓబి పనులపై ప్రభుత్వం ప్రత్యేకంగా ముందుకు వెళ్తుందని తెలిపారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గంలో మామునూరు ఎయిర్ పోర్ట్ ఏర్పాటుకు చర్యలు వేగవంతంగా చేపట్టడం జరుగుతుందన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు, ఇన్నర్ రింగ్ రోడ్డు ఏర్పాటు నిమిత్తం భూ నిర్వాసితులకు పరిహారం త్వరితంగా అందించుటకు చర్య లు తీసుకుంటునట్లుతెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేలో ప్రజలు భాగస్వాములై పూర్తి వివరాలు అందించి సహకరించాలన్నారు.అనంతరం మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్లు డాక్టర్ సత్యశారదాదేవి, పి. ప్రావిణ్యలు మాట్లాడారు.




# కోటగుళ్ళు, గణపసముద్రం అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

**రూ. 25 కోట్లతో అమృత్ పథకంలో కోటగుళ్ల అభివృద్ధికి ప్రతిపాదనలు**

**సరస్సు కట్టను సుందరంగా తీర్చిదిద్దుతాం**

**త్వరలో గణపురంలో సెంట్రల్ లైటింగ్ సిస్టం రోడ్డు వెడల్పు పనులు**

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**72 మంది లబ్ధిదారులకు కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ**




గణపురం, (గణపురం రూరల్) నవంబర్ 06 మేజర్ న్యూస్ సూర్య: గణపేశ్వరాలయం కోటగుళ్లు గణపసముద్రం సరస్సు కట్టను టూరిజం స్పాట్ గా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం గణపురం మండల కేంద్రంలోని రైతు వేదికలో 72 మంది లబ్ధిదారులకు షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నామని ఎన్ని ఇబ్బందులు ఉన్నా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ నిరాటంకంగా కొనసాగుతుందన్నారు. ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు 6 గ్యారంటీలు అమలు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ముఖ్యంగా నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని అందులో భాగంగా గణపురం కోటగుళ్లు గణపసముద్రం సరస్సు కట్టను సుందరంగా తీర్చిదిద్దేందుకు ఇప్పటికే కోట్ల రూపాయల నిధులు కేటాయించామని కోటగుళ్ల అభివృద్ధికి అమృత్ పథకం కింద కేంద్ర ప్రభుత్వానికి 25 కోట్లతో ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. సరస్సు కట్టపై ఇప్పటికే అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయని ప్రభుత్వం నుండి సిసి రోడ్డు నిర్మాణానికి అనుమతులు తేవడం జరిగిందన్నారు. కట్టపై హనుమాన్ దేవాలయాన్ని రెండు కోట్లతో అభివృద్ధి చేస్తామన్నారు. అదేవిధంగా గణపురం మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ సిస్టం రోడ్డు వెడల్ పనులు త్వరలో ప్రారంభిస్తామని గణపురం నుండి ధర్మారావుపేట వైపు డబుల్ సిసి రోడ్డు నిర్మాణం త్వరలో ప్రారంభమవుతుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో గణపురం తహసిల్దార్ మధుర కవి సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో ఎల్ భాస్కర్, మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్, పిఎసిఎస్ చైర్మన్ కన్నబోయిన కుమార్ యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్, మాజీ సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్, మాజీ జెడ్పిటిసి ముత్యాల రాజయ్య, చెల్పూర్ మాజీ సర్పంచ్ కొత్త వెంకన్న పద్మ, పొనగంటి మలహలరావు,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దూడపాక శంకర్, కట్కూరి శ్రీనివాస్ వోరుగంటి కృష్ణ గౌడ్ కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు పోశాల మహేష్, రాజపురోహితు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# 2024 సం. నకు ఉత్తమ ఓటరు అవగాహన ప్రచార అవార్డుకు నామినేషన్ల ఆహ్వానం

## జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్.6,మేజర్ న్యూస్(సూర్య): ప్రజాస్వామ్యంలో ఓటు విలువ, ఓటు హక్కు వినియోగించుకోవడం పై 2024 సంవత్సరంలో ఓటర్లకు అవగాహన పెంపొందించి చైతన్య పరచడానికి కృషి చేసిన ఉత్తమ ప్రచారానికి సంబంధించి, భారత ఎన్నికల సంఘం మీడియా అవార్డులను ప్రకటించిందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. మీడియా హౌస్ ల నుండి 2024 సం.నకు ఉత్తమ ఓటరు అవగాహన ప్రచార అవార్డుకు నామినేషన్స్ ను ఆహ్వాని స్తున్నట్లు తెలిపారు.ఈ అవార్డులు నాలుగు విభాగాల్లో ఉన్నాయని, ప్రింట్ మీడియా, టెలివిజన్, రేడియో, ఆన్లైన్ సోషల్ మీడియాకు ఒక్కొక్కటి చొప్పున ఇవ్వనున్నట్లు తెలిపారు. ఓటరు హక్కులపై అవగాహన పెంపొందిం చడం, ఎలక్షన్ టెక్నాలజీ అంశాలను ప్రచారం చేయడం వంటి అంశాల్లో ప్రాముఖ్యతను చూపిన మీడియా సంస్థలను గుర్తించడం ఈ అవార్డుల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ అవార్డులను జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా, 2025 జనవరి 25వ తేదీన అందజేయనున్నట్లు తెలిపారు.ప్రచార నాణ్యత, ఖచ్చితత్వం, ప్రజా పరిజ్ఞానం, ఓటర్లకు సరైన సమాచారాన్ని అందించడం, ప్రత్యేక కథనాలు, చర్చలు వంటి అంశాల ఆధారంగా ఈ అవార్డులను నిర్ణయిస్తారని, ప్రతి విభాగంలో పాల్గొనే సంస్థలు తమ ప్రచారం యొక్క సారాంశం, ప్రచురణ లేదా ప్రసారం యొక్క వార్త ఇతర సంబంధిత ప్రచార కార్యకలాపాలతో సహా నిజ ప్రతులను సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. డిసెంబర్ 10,2024 లోగా తమ సిఫార్సును రాజేష్ కుమార్ సింగ్, అండర్ సెక్రటరీ (కమ్యూనికేషన్), ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా, నిర్వచన్ సదన్, అశోక రోడ్, న్యూ ఢిల్లీ...110001 చిరునామాకు పంపాలని పేర్కొన్నారు. ఈమెయిల్లోర్ఝ్బఛీజ్ఛీ–ఛీజీఠిజీటజ్ఞ్చాఛిజీ.జౌఠి.జీ కు పంపవచ్చని, హిందీ లేదా ఇంగ్లీష్ కాకుండా ఇతర భాషలలో ఉన్నట్లైతే ఆంగ్ల అనువాదాన్ని కూడా జతపరచాలని తెలిపారు.ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ప్రకటించిన 2024 ఉత్తమ ఓటరు అవగాహన ప్రచార అవార్డుకు గాను క్రింది చూపిన నిబంధనలు మరియు షరతులు వర్తిస్తాయని తెలిపారు. ప్రింట్ మీడియా, టెలివిజన్, రేడియో, ఆన్లైన్/సోషల్ మీడియా విభాగాల్లో అవార్డులు అందిస్తారన్నారు. ప్రతి విభాగంలో ఉన్నత ప్రమాణాలు తీసుకున్న ప్రసార సమయం, సామర్థ్యం, మరియు ప్రజలపై చూపిన ప్రభావం వంటి అంశాలను పరిగణలోకి తీసుకుంటారని తెలిపారు. ప్రింట్ మీడియా ప్రచురించిన వ్యాసాల సంఖ్య, ఆర్టికల్స్ ప్రచురించిన ప్రింట్ ఏరియా స్క్వేర్ సెంటీమీటర్లు, మరియు పాఠకులలో అవగాహన కల్పించేందుకు చేసిన కార్యక్రమాల సమాచారాన్ని పిడిఎఫ్ సాఫ్ట్ కాపీ/వెబ్ అడ్రస్ లింక్/ఫుల్ సైజ్ ఫోటో కాపీ/ న్యూస్ పేపర్ ప్రింట్ కాఫీ/ఆర్టికల్స్ సమర్పించాలని తెలిపారు.టెలివిజన్, రేడియో ఎంట్రిలకు ప్రసారమైన కార్యక్రమం యొక్క వ్యవధి, ఫ్రీక్వెన్సీ, మొత్తం ప్రసార సమయం వివరాలను సిడి,డివిడి , లేదా పెన్ డ్రైవ్ ద్వారా సమర్పించాలని తెలిపారు. ఆన్లైన్/సోషల్ మీడియా పోస్టు, బ్లాగ్లు, ట్వీట్లు, లేదా ఇతర సోషల్ మీడియా ప్రచారాల సమీక్షను, మరియు వాటి ప్రభావం వివరాలతో పిడిఎఫ్ సాఫ్ట్ కాపీ/వెబ్ అడ్రస్ లింక్/ ఆన్లైన్ యాక్టివిటీ వివరాలు సమర్పించాలని సూచించారు. 2024 సంవత్సరం లోనే ప్రసారం, ప్రచురణ లేదా ఆన్లైన్లో పోస్టు చేయబడాలని, ఇతర భాషలలో సమర్పించినట్లైతే ఆంగ్ల అనువాదం తప్పనిసరి అని తెలిపారు.ప్రతి ఎంట్రీ కి సంస్థ పేరు, చిరునామా, టెలిఫోన్, ఫ్యాక్స్ నంబర్లు, ఈమెయిల్ ,తదితర పూర్తి వివరాలతో 10 డిసెంబర్ 2024 లోగా పంపాలని పేర్కొన్నారు. ప్రతి ఎంట్రీని ప్రచారం నాణ్యత, సరికొత్త ప్రచార పద్ధతులు, ప్రజలపై సాధించిన ప్రభావం వంటి అంశాల ఆధారంగా ఆమోదిస్తారని తెలిపారు.



## ఫిర్యాదుదారుల పట్ల మర్యాదపూర్వకము గా మెలగాలి

### జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

### పెద్ద వంగర పోలీస్ స్టేషన్ ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ



పెద్దవంగర నవంబర్6, సూర్య మేజర్ న్యూస్: ఫిర్యాదుదరుల పట్ల మర్యాద పూర్వకము గా మెలగాలని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అన్నారు.పెద్ద వంగర పాత పోలీస్ స్టేషన్ నూతన భవనంలోకి మార్చారు.ఈ సందర్భంగా బుధవారం పెద్ద వంగర పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని అన్నారు. ఫిర్యాదుదరుల పట్ల మర్యాదపూర్వకము గా మెలగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రుర్ డిఎస్పీ కృష్ణ కిషోర్, తొర్రుర్ సీఐ జగదీష్, పెద్దవంగర ఎస్.ఐ క్రాంతి కిరణ్, తొర్రుర్ ఎస్.ఐ ఉపేందర్, దంతాలపల్లి ఎస్. ఐ రాజు, నర్సింహుల పేట ఎస్.ఐ సురేష్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

## ఇంటింటి సర్వే, కులగణన చారిత్రాత్మకం

### రాహుల్ ఇచ్చిన మాట నెరవేరుస్తున్నాం

### కామారెడ్డి డిక్లరేషన్ అమలు

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



గణపురం నవంబర్ 06 మేజర్ న్యూస్ సూర్య: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అమలు చేస్తున్నామని అందులో భాగంగానే ఇంటింటి సర్వే కులగణన చేపట్టడం జరుగుతుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి వచ్చిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అధినేత రాహుల్ గాంధీ కామారెడ్డి లో చేసిన డిక్లరేషన్ అమలు చేస్తున్నామని ఇంటింటి సర్వే కులగణన చరిత్రలో నిలిచిపోతుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే ఈ ప్రక్రియ పూర్తవుతుందని ఎమ్మెల్యే సందర్భంగా అన్నారు. తెలంగాణలో కులగణన ఇంటింటి సర్వే పూర్తయిన తర్వాత మన రాష్ట్రాన్ని దేశంలోని ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటాయని ఎమ్మెల్యే గండ్ర అన్నారు.



## గ్రామాలలో సోషల్ ఎకనామిక్ సర్వే ప్రారంభం

### ఇంటింటికి డోర్ స్టిక్కరింగ్ లు వేసిన ఎన్యుమరేటర్లు

చెన్నారావుపేట నవంబర్ 6 (సూర్య మేజర్ న్యూస్): సోషల్ ఎకనామిక్ (సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల) సర్వే గ్రామాలలో బుధవారం ప్రారంభమైంది. మండలంలోని బోజేర్వు గ్రామంలో సోషల్ ఏకానామిక్ సర్వేలో భాగంగా గ్రామంలో ఇంటింటికి స్టిక్కర్ లను పంచాయతీ కార్యదర్శి స్వరాజ్యం ఆధ్వర్యంలో ఎన్యుమరేటర్స్ గ్రామ కారోబార్ సమక్షంలో అంటించడం జరిగింది.ఈ నెల 9వ తేదీ నుండి 30 వ తేదీ వరకు జరిగే సర్వేకు గ్రామస్తులందరూ సహకరించాలని కోరారు. ప్రతి ఇంటికి సర్వేకు వచ్చే తేదీని కూడా స్టిక్కరింగ్ లో పేర్కొన్నారు. అలాగే సర్వేకు వచ్చిన ఎన్యుమరేటర్ కు ఆధార్, రేషన్ కార్డు, బ్యాంక్ పాస్ బుక్, ధరణి పట్టా, అందరి విద్యార్హతలు, గ్యాస్, తదితర వివరాలను తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్యుమరేటర్స్ ముదురుకోళ్ల సంపత్, గుగులోతు బాలు, కరోబార్ వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

గీసుగొండ నవంబర్ 6 మేజర్ న్యూస్ (సూర్య)సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ప్రజలందరు భాగస్వామ్యులు అయి సరియైన సమాచారం అందించి సహకరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.గీసుగొండ మండలములోని ఊకల్ గ్రామములో చేపడుతున్న సర్వే ను బుదవారం పరిశీలించారు.ఈ సంధర్బంగా ఏర్పాటు చేసిన గ్రామ సభలో ఆమె మాట్లాడుతూ 150 కుటుంబాలను ఒక బ్లాకు చేసి సర్వే నిర్వహిస్తారని అన్నారు.ఈ సర్వేలో జిల్లా ప్రజలందరూ భాగస్వామ్యులై ఖచ్చితమైన సమాచారం అందించాల్సిందిగా కోరారు.సర్వే కోసం ఒక గంట కేటాయించి కుటుంబ వివరాలు సరిగా తెలపాలని సూచించారు.లేదంటే ప్రభుత్వం అందించే పథకాలు కోల్పోతారని అన్నారు.సీఈఓ రాంరెడ్డి,మండల ప్రత్యేక అధికారి డి.సురేష్,తహసీల్దార్ యం.డి రియాజుద్దిన్,ఎంపిడిఓ వి.కృష్ణవేణి, ఎంపీఓ అడేపు ప్రభాకర్,పంచాయితి కార్యదర్శి శ్రీధర్, ఎన్యూమినేటర్లు,గ్రామస్థులు పాల్గొన్నారు.



# సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్6,మేజర్ న్యూస్(సూర్య): సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.బుధవారం నుండి ప్రారంభమైన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను మహబూబాబాద్ పట్టణం లోని సోమ్లాతండా 26 వార్డు ఆదర్శనగర్, జమండ్లపల్లి అంబేద్కర్ నగర్ మహబూబాబాద్ మండలం పర్వతగిరి, కంబాలపల్లి గ్రామాల్లో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా



చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే జిల్లాలో పకడ్బందీగా నిర్వహిం చేందుకు ప్రణాళిక ప్రకారం సిబ్బందిని నియమించడం జరిగిందని, ఈరోజు నుండి మూడు రోజులు కుటుంబాలు, ఇంటి నెంబర్లు, గ్రామం, వార్డు,



కుటుంబాల సంఖ్య, ఇంటింటి స్టిక్కరింగ్ చేసి ప్రాథమిక సమాచారం సేకరిస్తారని, అనంతరం పూర్తి సర్వే 9 తారీకు నుండి కొనసాగుతుందని ఈ సర్వే కోసం (1884) మంది ఎన్యుమరేటర్లను నియమించి వారిపై (186) మంది సర్వే సూపర్వైజర్ లను నియమించడం జరిగిందన్నారు.2 లక్షల 45



వేల 953 కుటుంబాల (గృహాల) సర్వే నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఎన్యుమరేటర్లు ప్రజల వద్ద నుండి ప్రభుత్వ సూచనల ప్రకారం సరియైన పూర్తి సమాచారం సేకరించాలని, విధులలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని సూచించారు. సర్వే యొక్క రోజువారి నివేదికలను సమర్పించాలని సూపర్వైజర్లను నోడల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పర్వతగిరి గ్రామ కార్యదర్శి పార్వతి, 26వ వార్డు, ఆదర్శ్ నగర్ ఆర్పి సరిత లను సర్వే ఎలా చేస్తున్నారు వివరాలు అడిగి తెలుసుకున్నారు.కలెక్టర్ వెంట మహబూబాబాద్ తహసిల్దార్ భగవాన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రవీందర్, ఎంపీడీవో రఘుపతి, తదితరులు ఉన్నారు.

## హౌస్ స్టిక్కరింగ్ ప్రక్రియ పర్యవేక్షించిన అదనపు కలెక్టర్



మంగపేట, నవంబర్ 6, సూర్య(మేజర్ న్యూస్):ములుగు జిల్లా మంగపేట మండలంలో జరుగుతున్న హౌస్ స్టిక్కరింగ్ ప్రక్రియను బుధవారం ఆదనపు కలెక్టర్ సంపత్ రావు పర్యవేక్షించారు. ముఖ్యంగా చుంచుపల్లి గ్రామంలో పర్యటించి హౌస్ స్టిక్కరింగ్ సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎంపిఓ సురేష్ , ఎంపిడిఓ కార్యాలయ సూపరింటెండెంట్ సుదర్శన్ మరియు తదితరులు ఉన్నారు.

### మంచినీళ్ల బోరు ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



మంగపేట, నవంబర్ 6, సూర్య(మేజర్ న్యూస్):మంగపేట మండలంలోని చెరుపెల్లి ఎస్ సి కాలనీ లో మంచినీళ్ల బోరును బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపెల్లి వెంకటేశ్వర్లు బీసీ సెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పూజారి వెంకన్న, పూజారి నరేందర్, యెంపెల్లి వీరాస్వామి, యెంపెల్లి లాలయ్య కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ చెరుపెల్లి ఎస్ సి కాలనీ లో మంచినీళ్ల బోరు ఫెయిల్ కావడం తో ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకుని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క దృష్టికి తీసుకు వెళ్ళగా వెంటనే స్పందించి కాలానికి మంచినీళ్ళ బోరు మంజూరు చేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో లక్ష్మి నరసింహాస్వామి, కారం సంతోష్, చెరుపెల్లి గ్రామస్థులు యెంపెల్లి సూర్యం, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# బుగులోని జాతరకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

### జాతర విజయవంతానికి సమిష్టి కృషి చేయాలి

### కలెక్టర్ రాహుల్ శర్మ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

భూపాలపల్లి సూర్య ప్రతినిధి నవంబర్ 06 మేజర్ న్యూస్: ఈ నెల 14 నుండి 18 వరకు జరుగనున్న భూలోని వెంకటేశ్వర స్వామి జాతరకు అన్ని ఏర్పాట్లు చేయాలని వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సకల సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు లు అన్నారు. జాతర నిర్వహణపై బుధవారం ఐడిఓసి కార్యాలయంలో సమన్వ య కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున భక్తులకు ఎలాంటి ఇబ్బ



ందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. సమయం చాలా తక్కువ ఉందని 14 న జాతర ప్రారంభం అవుతుందని రానున్న వారం రోజుల్లో అప్పగించిన పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని తెలిపారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. రహదారుల వెంబడి పిచ్చి మొక్కలు తొలగించి పరిశుభ్రం చేయాలని అన్నారు. 24 గంటలు నిరంతర



విద్యుత్ సరఫరా చేసేందుకు తక్షణమే పనులు ప్రారంభించాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. అధిక సంఖ్యలో బస్సులు నడపాలని, అగ్ని ప్రమా దాల నివారణకు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అప్పగించిన పనులను సమన్వయంతో పూర్తి చేయాలన్నారు. వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి చేరుకునే అన్ని రహదారుల్లో మరమ్మతులు చేపట్టాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. వచ్చే భక్తులకు సురక్షిత మంచినీటి సరఫరాకు చర్యలు చేపట్టాలనిఈ నెల 11వ తేది వరకు నిర్దేశించిన అన్ని పనులు పూర్తి చేయాలని తెలిపారు.వైద్య ఆరోగ్య శాఖ అత్యవసర వైద్య కేంద్రాలు ఏర్పాటు తో పాటు అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని ఆర్ డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. అనంతరం జాతర గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా అటవీశాఖ అధికారి వసంత, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డిపిఓ నారాయణ రావు, జిల్లా వైద్యాధికారి డా.మధుసూదన్, డిఎస్పీ సంపత్ రావు, అగ్నిమాపక అధికారి శ్రీనివాస్, దేవాలయ ఈఓ శ్రీనివాస్, దేవాలయ చైర్మన్ రుంటాల వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.





# భద్రకాళి చెరువు పూడికతీత పనులకు చర్యలు తీసుకోవాలి

### వరంగల్,హన్మకొండ కలెక్టర్లు డాక్టర్ సత్య శారద,పి.ప్రావీణ్య

వరంగల్ ప్రతినిధి నవంబర్6 మేజర్ న్యూస్(సూర్య): భద్రకాళి చెరువు పూడికతీత పనులకు అధికారులు సమన్వయంతో అన్ని చర్యలు తీసుకోవాలని హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు పి. ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. బుధవారం హనుమ కొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద,గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే లతో కలిసి హనుమకొండ,వరంగల్ జిల్లాల పరిధిలో వివిధ అభివృద్ధి,వాటి పురోగతి కి సంబంధించిన అంశాలపై రెవెన్యూ, సాగునీటిపారుదల,కుడా, మున్సిపల్,జిల్లా పంచా యతీ, మత్స్య,దేవాదాయ తదితర శాఖల అధికారులతో హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ భద్రకాళి చెరువు లో పూడిక తీత పనులను చేపట్టేందుకు అధికారులు సమన్వయంతో అన్నీ చర్యలు తీసుకోవాలని అన్నారు. చెరువులో ఉన్న నీటిని పూర్తిగా తీసివేసిన అనంతరం పూడికతీత పనులు చేపట్టాలన్నారు.చెరువు నీరు బయటకు తీసేటప్పుడు నగరం నుండి వెళ్తున్న మురుగునీటి కాల్వలలో చెత్తచెదారం, ఇతరత్రా ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.నగరంలో కల్వర్టులు ఉన్నచోట్లా ఏవైనా ఇబ్బందులు ఉన్నట్లయితే వాటిని తొలగిస్తే ఎక్కడ ఆగకుండా నీరు సాఫీగా వెళ్తుందన్నారు.నగరంలో 382ఎకరాల విస్తీర్ణంలో ఉన్న భద్రకాళి చెరువులో పూడికతీత చేయకపోవడం వల్ల నీటి సామర్థ్యం తగ్గిందని ,వర్షాకాలంలో బొంది వాగు వరద నీరు భద్రకాళి చెరువులో నిలవ ఉండడంతో పాటుగా భూగర్భ జలాలు పెరిగే విధంగా వెంటనే భద్రకాళి చెరువును పూడిక తీయుటకు ముందుగా నీటిపారుదల శాఖ అధికారులు చెరువులో ఉన్న నీటిని తొలగించుటకు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు.కాపువాడ వద్ద నుండి ప్రతిరోజు 500 క్యూసెక్కుల నీటిని వదిలే విధంగా చర్యలు తీసుకుంటూ కాపువాడ నుండి నాగారం వరకు నాలాల వెంబడి ఉన్న గృహాలకు ఎలాంటి హాని కలుగకుండా ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు. బల్దియా,పంచాయతీ శాఖల ఆధ్వర్యంలో అధికారుల ద్వారా బృందాలు ఏర్పాటు చేసి ప్రజలను చైతన్యం చేయాల్సిందిగా ఆదేశించారు. వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ వరంగల్ నగరం నుండి ఇన్ ఫ్లో ఉందని,హనుమకొండ నగరం నుండి అవుట్ ఫ్లో ఉందన్నారు. అధికారుల సమన్వయంతో భద్రకాళి చెరువు పూడికతీత పూర్తి చేయాలన్నారు.ఈ సమావేశంలో కుడా పీవో అజిత్ రెడ్డి,ఈఈ భీమ్ రావు,డీపీవో లక్ష్మీ రమాకాంత్,కల్పన,ఈఈ ఇరిగేషన్ సీతారాం ,పలువురు తహసీల్దార్లు, ఐబీ,ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సర్వే సిబ్బందికి సరైన సమాచారం ఇవ్వాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

### ఇంటింటి సర్వే సరళి పరిశీలన

గణపురం నవంబర్ 06 మేజర్ న్యూస్ సూర్య:సర్వే సిబ్బందికి సరైన సమాచారం ఇచ్చి సహకరించాలని, తప్పుడు సమాచారం ఇవ్వొద్దని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం గణపురం మండలం 3వ వార్డు, భూపాలపల్లి మండలం కృష్ణ కాలనిలో సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా హౌస్ లిస్టింగ్ సర్వే ప్రక్రియను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏ ఒక్క కుటుంబాన్ని వదల కుండా వివరాలు సేకరించాలని సూచించారు. కుటుంబ వివరాలు చెబితే ఏదో జరుగుతుందనే అపోహ వద్దని





వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు. బుధ గురువారాల్లో రెండు రోజుల పాటు గ్రామ పంచాయతి, మున్సిపాలిటీలో సమగ్ర ఇంటింటి కుటుంబ జాభితా సర్వే చేయనున్నట్లు తెలిపారు. సర్వే నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని, ఒక్క ఇంటిని కూడా వదల కుండా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు, మండల, నియోజకవర్గ ప్రత్యేక అధికారులను నియమించామని స్పష్టం చేశారు.ఈ సర్వేలో ప్రతి కుటుంబం బుక్ లెట్ లో పొందుపరిచిన కుటుంబ వివరాలను నమోదు చేస్తారని అన్నారు. ప్రజలు సర్వే సిబ్బందికి సహకరించాలని సూచించారు. ఫారంలో అడిగిన అంశాల ఆధారంగా అన్ని అంశాలకు సమాచారం ఇవ్వాల్సి ఉంటుందని, సమాచారంలో తప్పులు లేకుండా ఇవ్వాలన్నారు. పూర్తిస్థాయి సమాచారం సర్వేలో ఉంటే ప్రయోజనకరంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో ఆర్డిఓ, నియోజకవర్గ నోడల్ అధికారి, తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, శ్రీనివాస్, ఎంపీడిఓ భాస్కర్, సూపర్ వైజర్ ఉష, ఎన్యూమరేటర్ సుభాశ్ తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వేలో ప్రతి ఇల్లు నమోదు కావాలి

### ప్రతి ఇంటిపై స్టిక్కర్ కనపడే విధంగా అంటించాలి

### ఈబీ నెంబర్లను స్టిక్కర్లపై తప్పనిసరిగా వేయాలి

### జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

దేవరుప్పుల నవంబర్ 06 (మేజర్ న్యూస్ సూర్య): సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ సర్వే కొరకు జిల్లాలో చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే తీరును జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఐఏఎస్ పాలకుర్తి మండల కేంద్రం లోనూ, లింగాలఘనపూర్ మండలం నెల్లుట్ల గ్రామంలోని పర్యటించి పరిశీలించారు. సుమారు 150 ఇళ్ళకు ఒక ఎన్యూమరేటర్ ఏర్పాటు చేయడం జరిగిం





దని, వారు ఇంటింటికి తిరిగి వివరాలు సేకరిస్తున్నందున ప్రజలు సహకరించాలన్నారు. సర్వే చేసినట్లుగా ప్రతి ఇంటిపై తప్ప సరిగా స్టిక్కర్ని అంటీంప చేస్తామన్నారు. సర్వేకు కావలసిన పత్రాలను ముందుగా సిద్ధం చేసి ఉంచుకోవాలని తెలియజేశారు. 9వ తేదీ నుండి సర్వేఫారంతో ప్రతిఇంటికి వచ్చిసమగ్రంగా సామాజిక కుటుంబ వివరాలను నమోదు చేస్తామన్నారు. కలెక్టర్ వెంట స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఇంచార్జ్ ఆర్డిఓ సుశీల తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో రాములు, తదితరులు పాల్గొన్నారు.

# సన్న రకం దొడ్డు రకం వడ్లకు వేర్వేరుగా కేంద్రాలను ఏర్పాటు చేయాలి

### రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

### జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

దేవరుప్పుల నవంబర్ 06 (మేజర్ న్యూస్ సూర్య): వ్యవసాయ శాఖ అధికారులు రైతులతో సమావేశం ఏర్పాటు చేయాలని సన్న రకం దొడ్డు రకం దాన్యం కొనుగోల్లను వివరించి చెప్పాలన్నారు. ధాన్యం ఆరబెట్టాకే కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని చెప్పాలన్నారు. తేమశాతం వచ్చిన సన్న రకం ధాన్యాన్ని ముందుగా రవాణా చేపట్టాలి. సన్న రకం ధాన్యాన్ని ప్రోత్సహించేందుకే 500 రూపాయలు బోనస్ అని బుధవారం పాలకుర్తి మండలంలో కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఐఏఎస్ పర్యటించి ఈరవెన్ను, తొర్రూరు జె, చాకలి ఐలమ్మ పాలకుర్తి మార్కెట్ యార్డులలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ధాన్యాన్ని పరిశీలించి సన్న రకం, దొడ్డు రకం ధాన్యాలను వేరువేరుగా ఏర్పాటు చేసి కొనుగోలు చేయాలని, మూమెంట్ రిజిస్టర్ లో కేంద్రం నిర్వహణ పనితీరును నమోదు చేయాలని సహకార సంఘ నిర్వాహకులకు సూచించారు. తేమ శాతం వచ్చిన సన్న రకం ధాన్యాన్ని ముందుగా తరలించాలన్నారు. ఓపి ఎమ్మెస్ పై పూర్తిస్థాయిలో అవగాహన పొందాలన్నారు. రోడ్లపై ధాన్యాన్ని ఆరబెట్టరాదని, రైతులు తమ పొలాల్లోనే ధాన్యాన్ని ఆరబెట్టుకుని కొనుగోలు కేంద్రాలకు తేవాలన్నారు. మార్కెట్ యార్డ్ లో ఉన్న





స్థలాన్ని వినియోగించుకోవాలన్నారు.తేమశాతం ప్రతి రోజు రైతులకు చూపిస్తూ రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు. కలెక్టర్ వెంట పాలకుర్తి తహసీల్దార్ శ్రీనివాసరావు, పి. ఏ. సి. ఎస్ చైర్మన్ మైసి రెడ్డి, ఏ ఈ ఓ దీపక్, రాధిక, రైతులు హమాలీ లు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

### పి.ఏ.సి.యస్ అధ్యక్షులు చిడెం మోహన్ రావు
### మాజీ జడ్పిటిసి పాయం రమణ

వెంకటాపురం నూగూరు నవంబర్ 6 సూర్య మేజర్ న్యూస్ : రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని పి ఏ.సి.యస్ అధ్యక్షులు చిడెం మోహన్ రావు అన్నారు వెంకటాపురం మండలంలోని ఏఎంసి మార్కెట్ యార్డు నందు వెంకటాపురం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పి.ఏ.సి.యస్ అధ్యక్షులు చిడెం మోహన్ రావు , మాజీ జడ్పిటిసి పాయం రమణ ప్రారంభించడం జరిగినది. ప్రభుత్వ మద్దతు ధర క్వింటాల్ కు ఏ గ్రేడ్ రూ. 2320/- లు, కామన్ రకానికి రూ. 2300/- లు కల్పించడం జరుగుతుంది. అదనంగా ఈ సంవత్సరం సన్నాలకు ప్రభుత్వం క్వింటాల్ కు రూ. 500/- బోనస్ ఇస్తుందని తెలిపారు. సొసైటీ ఆద్వర్యంలో 5 కొనుగోలు కేంద్రాలు మంజూరి అయినాయని రైతులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరడం జరిగింది దళారులకు తక్కువ ధరలకు అమ్ముకుని నష్టపోవద్దని ఇందు మూలంగా చూచించారు. రైతులు పండించిన పంటను తేమశాతం 17 వచ్చేవరకు ఆరబోసుకోని, చెత్త చెదారం లేకుండా తూర్పార పట్టుకుని శుబ్రం చేసుకున్నాక కొనుగోలు



కేంద్రాలకు తీసుకురావాలన్నారు. తేమ 17 శాతం వచ్చి ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఉన్న ధాన్యానికి ఏ ఈ ఓ లు ఇచ్చిన టోకెన్ నెంబర్ల ప్రకారం వరుస క్రమంలో కొనుగోలు జరపడం జరుగుతుందని తెలిపారు. కావునా రైతులందరు సహకరించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ డెరైక్టర్ పల్నాటి ప్రకాశ్ రావు, సెక్రటరీ ఆర్ వి వి సత్యనారాయణ, సంఘ సిబ్బంది, సెంటర్ ఇంచార్జ్ లు రైతులు చిడెం శివ, జక్కుల సమ్మయ్య, మద్దుకురి ప్రసాద్, సుద్దపల్లి సత్యనారాయణ, తదితరులు రైతులు, హమాలీలు పాల్గొన్నారు.

# వినియోగదారుల హక్కులపై జాతీయ సదస్సు



నెక్కొండ, నవంబర్ 6: భారత వినియోగదారుల సంఘాల సమాఖ్య కన్స్యూమర్ కాన్ఫేడరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ ) ఆధ్వర్యంలో రెండు రోజుల జాతీయ వినియోగదారుల సదస్సు నిర్వహిస్తున్నట్లు సీసీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి వెల్లడించారు. వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో సీసీఏ ప్రధాన కార్యదర్శి బూరుగుపల్లి శ్రవణ్ కుమార్ స్వగృహంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో జాతీయ సదస్సు వివరాలను వెల్లడించారు. సీసీఐ రాష్ట్ర అధ్యక్షులు మొగిలిచర్ల సుదర్శన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూగురుపల్లి శ్రావణ్ కుమార్ తో కలిసి చక్రపాణి జాతీయ సదస్సు కార్యక్రమం లక్ష్యాలను నిర్దేశించారు. తెలంగాణా రాష్ట్రంలో అక్టోబర్ 14 నుండి ప్రారంభమైన 'ఈట్ రైట్ ఫుడ్' అనే అంశము పై మూడు నెలల పాటు నిర్వహిస్తున్న సర్వే, చైతన్యం కార్యక్రమం లో భాగంగా ఈ నెల 18, 19 లలో నిజామాబాద్ జిల్లా కేంద్రం లో రెండు రోజుల వినియోగదారుల జాతీయ సదస్సు జరుగుతున్నదన్నారు. మొదటి రోజు 18 తేది కన్స్యూమర్ కాన్ఫేడరేషన్ ఆఫ్ ఇండియా సిసిఐ వినియోగదారుల ప్రతినిధుల జాతీయ కమిటీ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం జరుగనున్నదన్నారు. వివిధ రాష్ట్రాలకు చెందిన 53 మంది జాతీయ

**రెండు రోజులపాటు తెలంగాణలో శిక్షణ**
**నవంబర్ 18 ,19న సీసీఐ ఆధ్వర్యంలో**
**నిజామాబాదులో నిర్వహణ ... సీసీఐ జాతీయ నేతల వెల్లడి**

కమిటీ ప్రతినిధులు ఈ సదస్సులో హాజరవుతున్నారన్నారు. చీఫ్ పాట్రన్ డా. అనంత శర్మ, డా. అరుణ్ కుమార్, జాతీయ అధ్యక్షురాలు ప్రీతి పాండ్య, కార్య నిర్వాహక అధ్యక్షుడు యం. సెల్వరాజు ల అధ్వర్యంలో జరిగే గవర్నింగ్ కౌన్సిల్ లో వినియోగదారుల హక్కుల పరిరక్షణ పై పలు తీర్మానాలు చేయనున్నట్లు జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి తెలిపారు. ఆహార కల్తీ లేని ప్రభుత్వ విధానాలు, వివిధ ప్రభుత్వ రంగ సంస్థల భాద్యతలు అనే అంశము పై తేది 19న జరిగే జాతీయ సదస్సులో సూక్ష్మ పోషకాలను అదనంగా కలిపే ఫోర్టిఫైడ్ బియ్యం, వంట నూనెలు, వనస్పతి, పాలు, పాలపొడి నాణ్యతలలో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండరడ్స్ ప్రమాణాలు, ప్రభుత్వ రంగ సంస్థలైన పౌరసరఫరాల శాఖ, లీగల్ మెట్రాలజీ, ఆహార కల్తీ నిరోధక శాఖ, ఐసీడీఎస్,ఆగ్ మార్క్ , ఔషద నియంత్రణ శాఖ, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండరడ్స్ ల ముఖ్య పాత్ర లపై సదస్సు జరుగనున్నదని సిసిఐ రాష్ట్ర అధ్యక్షుడు మొగిలి చర్ల సుదర్శన్ తెలిపారు.

ఇట్టి జాతీయ స్థాయి సదస్సులో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, అంగన్వాడీ టీచర్లు, వినియోగదారుల ప్రతినిధులు, విజిలెన్స్ మానికరం కమిటీ ప్రతినిధులు పాల్గొనాలని సి సి ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూరుగుపల్లి శ్రవణ్ కుమార్ కోరారు . అలాగే బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్, ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్ అధారిటీ ఆఫ్ ఇండియా, అగ్మార్క్ , హాల్ మార్క్ తదితర అంశాలపై శిక్షణా కార్యక్రమాలలో పాల్గొనాలనుకొనే ప్రతినిధులు ముందుగా ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు.

# ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించిన పెన్షనర్లు

స్టేషన్ ఘనపూర్, నవంబర్6, మేజర్ న్యూస్(సూర్య): రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తమ సమస్యలు తీర్చాలంటూ జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం వద్ద పెన్షనర్లు ధర్నా నిర్వహించి అనంతరం ఇంచార్జ్ ఆర్డీవో సుశీలకు వినతి పత్రం అందజేశారు.బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో పెన్షనర్ల మండలాధ్యక్షుడు మహ్మద్ దస్తగిరి మాట్లాడుతూ పెండింగులో ఉన్నటువంటి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల,పెన్షనర్ల 5 డీఏ/డీఆర్ లను వెంటనే ప్రకటించి అమలు చేయాలని కోరారు.ఈ కుబేర్లో పెండింగులో ఉన్నటువంటి అన్నిరకాల ఏరియర్స్ బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు.వేతన సవరణ పీఆర్సీ రిపోర్టును వెంటనే తెప్పించుకొని 1-7-2023 నుంచి మానిటరి బెనిఫిట్స్ పీఆర్సీఅమలు చేయాలని అన్నారు.కేంద్ర ప్రభుత్వం చెల్లిస్తున్నట్లు గ్రాట్యుటీ 20 లక్షల చెల్లించాలని తెలిపారు.మెడికల్ బెనిఫిట్స్ 600 నుంచి 3000 లకు పెంచాలని తెలంగాణ ఆవిర్భావ పారితోషికం ఇవ్వాలని పేర్కొన్నారు.సీ





సనియర్ సిటీజన్లకి మిగతా రాష్ట్రాల్లో ఇస్తున్నట్లుగా మన రాష్ట్రంలో బస్సు ఛార్జీలలో 50 శాతం రాయితీ ఇవ్వాలన్నారు.బిస్వాల్ కమిషన్ రికమండు మేరకు కేంద్ర ప్రభుత్వం చెల్లిస్తున్న మాదిరిగా 20 సంవత్సరాల సర్వీసుకు ఫుల్ పెన్షన్ 1-7-2018 నుంచి అమలు చేయాలన్నారు.అదేవిధంగా తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ను గుర్తించాలని జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ లో సభ్యత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కోతి బిక్షపతి,ఉపాధ్యక్షుడు జనార్ధన్ రెడ్డి,గౌరవాధ్యక్షుడు వి గోపాల్ రెడ్డి,జిల్లా కార్యదర్శిపి.వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షురాలు జి.సరసిజ, దీనమ్మ, గోన. వెంకటయ్య,వి. కొమరెల్లి, ఓంకార్,కొమురయ్య, రత్నం తదితరులు పాల్గొన్నారు.

## 16వ డివిజన్ జాన్ పాకలో పర్యటించిన కార్పొరేటర్



గీసుగొండ నవంబర్ 6 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ మహానగర పాలక సంస్థ 16వ డివిజన్ పరిధిలోని జాన్ పాక లో పలు అభివృద్ధి కార్యక్రమాలను,పారిశుధ్య పనులు, వాటర్ సప్లయ్ మొదలగు పనుల తీరును స్థానిక కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్ పరిశీలించారు. కార్యక్రమంలో జాన్ పాక బీ.ఆర్.యస్ పార్టీ నాయకులు ఎండి ఆరిఫ్,గాడ్దుల రాజు,బోనాల రమేష్, రాజేష్,వాటర్ మెన్ నవీన్, స్థానిక కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



చెన్నారావుపేట నవంబర్ 6 (సూర్య మేజర్ న్యూస్): సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు బుధవారం పంపిణీ చేశారు. మండలంలోని అమృతండా గ్రామంలో భూక్య దివ్య, నరసింహస్వామి, బోడ సార్కులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరు కాగా వాటిని బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు బోడ నరసింహ, మాజీ ఉపసర్పంచ్ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు డ్రగ్స్ కు బానిస కావొద్దు
### సైకియాట్రిస్ట్ డాక్టర్ రాము



చిట్యాల, నవంబర్ 6 మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ బి శ్రీదేవి అధ్యక్షతన బుధవారం మాదకద్రవ్యాల నిర్మూలన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సైకియాట్రిస్ట్ డాక్టర్ రాము, రెండవ ఎస్సై షాఖాన్, పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలకు అలవాటు పడితే మానసిక ఆందోళన అనారోగ్యానికి గురై విలువైన సమయాన్ని కోల్పోతారని అన్నారు. విద్యార్థులు డ్రగ్స్, మాదకద్ర వ్యాలకు అలవాటు కాకూడదని, మంచి భవిష్యత్తు నిర్మించుకోని, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో యుగంధర్, ప్రహరీ క్లబ్ నెంబర్ కానిస్టేబుల్ లింగన్న, లెక్చరర్లు, నాన్ టీచింగ్ స్టాప్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# సోషల్ ఎకనామిక్ సర్వేకు ప్రజలు సహకరించాలి

## వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి

## స్టిక్కరింగ్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్

## సర్వే పై గ్రామస్తులకు అవగాహన



చెన్నారావుపేట నవంబర్ 6 (సూర్య మేజర్ న్యూస్): సోషల్ ఎకనామిక్ (సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల) సర్వేకు గ్రామాలలోని ప్రజలు సహకరించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి అన్నారు. బుధవారం మండలంలోని పాత మగ్దుంపురం, అమీనాబాద్ గ్రామంలో సోషల్ ఎకనామిక్ సర్వేలో భాగంగా ఇంటింటికి నిర్వహిస్తున్న స్టిక్కరింగ్ ప్రక్రియను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఇంటింటికి డోర్ స్టిక్కరింగ్



ప్రక్రియను ఈనెల 8వ తేదీ వరకు పూర్తి చేయాలన్నారు. అలాగే 9 వ తేదీ నుండి 30వ తేదీ వరకు గ్రామాలలో ఇంటింటికి సర్వే కొనసాగుతుందన్నారు. సర్వే కోసం వచ్చిన ఎన్యుమరేటర్ కు కుటుంబ సభ్యుల ఆధార్, రేషన్ కార్డ్, బ్యాంకు పాస్ బుక్, ధరణి పట్టా, అందరి విద్యార్హతలు, గ్యాస్ తదితర వివరాలను క్లుప్తంగా తెలియజేయాలని తెలిపారు. దరఖాస్తు ఫారంలో పూర్తి వివరాలు నింపాక కుటుంబ యజమాని అన్ని వివరాలను చూసుకున్నాకే సంతకం చేయాలని సూచించారు. అనంతరం పాత మగ్దుంపురం గ్రామపంచాయతీలో గ్రామస్తులకు సర్వే పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో రామ్ రెడ్డి, చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ గోవిందరాజు, నర్సంపేట ఎంపీడీవో శ్రీనివాసరావు, గిర్దావర్ రజాక్, పంచాయతీ కార్యదర్శి శంషోద్దీన్, ఎన్యూమరేటర్లు సునీల్, రమాదేవి, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

## వైభవంగా పంచకూట శివాలయం

## మహాదేవ స్వామి పున: ప్రతిష్టా మహోత్సవం



ఆత్మకూర్, నవంబర్ 06, (సూర్య న్యూస్): శ్రీ పార్వతి దేవి సహిత పంచకూట మహాదేవ స్వామి విగ్రహా పున :ప్రతిష్ట కార్యక్రమాలు మొదటి రోజు బుధవారం అత్యంత వైవోపేతంగా కన్నుల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల నుండి భక్తులు మంగళ హారతులు పూజారి ద్రవ్యాలతో తరలివచ్చి ఆలయ పున: ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు. పూజారులు వేద బ్రాహ్మణుల మంత్రోచ్చారణ మధ్య ఉదయం గణపతి పూజ, గోపూజ, యాగశాల ప్రవేశం, మూల మంత్ర జపములు, నీరాజనం వంటి తంతులను నిర్వహించారు. సాయంత్రం జలాధివాసం, క్షీరాదివాసం రాజో ప్రచారంలు, తీర్థ ప్రసాద వితరణలు జరిగాయి. భక్తులు గ్రామం నుండి సాయంత్రం వేళ భక్తులు పెద్ద ఎత్తున నీటి బిందెలు తరలివచ్చి స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు.దీంతో గ్రామంలో శివనామస్మరణ ా మారు మోగింది. పూజాది తంతు కార్యక్రమాన్ని భక్తులు తిలకించి భక్తి పారవశ్యంలో మునిగి తేలారు. ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులకు అన్ని రకాల సౌకర్యాలను కల్పించారు. వాలంటీర్లు స్వచ్ఛందంగా పాల్గొని భక్తులకు సేవలు అందించారు.

### ఇనగాల ట్రస్ట్ ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద వితరణ ..

ఇనగాల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కీర్తిశేషులు ఇనగాల సుజిత అమరేందర్ రెడ్డి జ్ఞాపకార్థం భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇనగాల ట్రస్ట్ మేనేజింగ్ డాక్టర్ వివేకానంద రెడ్డి పూజారి కార్యక్రమాల్లో పాల్గొని మహా ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. భక్తులు పెద్ద ఎత్తున మహా అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.





## స్కాలర్షిప్ ప్రభుత్వం బిక్ష కాదు -

# విద్యార్థుల హక్కు

హనుమకొండ ప్రతినిధి నవంబర్ 6 మేజర్ ఇస్ (సూర్య): రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న 7500 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యులు మాచర్ల రాంబాబు డిమాండ్ చేశారు. బుధవారం ఏబీవీపీ హన్మకొండ జిల్లా ఆధ్వర్యంలో కరీంనగర్ జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అయన పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పాలకులు మారిన ప్రజల బ్రతుకులు మారడం లేదని గత పాలకులు విద్యారంగాన్ని పూర్తిగా విధ్వంసం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం సైతం విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ మరింత విధ్వంసం చేస్తుందని పేద, మధ్య తరగతి విద్యార్థులు ఉన్నత చదువు కోసం సంజీవని లాంటి ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని ఈ ప్రభుత్వం తూట్లుపొడిచే ప్రయత్నం చేయడం సిగ్గుచేటని అన్నారు. గత మూడు సంవత్సరాలుగా దాదాపు కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు పెండింగ్లో ఉన్నా ప్రభుత్వం నిమ్మకు నీలెత్తినట్లు వ్యవహరిస్తున్న తీరును ఏబీవీపీ తీవ్రంగా ఖండిస్తుంది. రాష్ట్రంలో స్కాలర్షిప్స్, రీయింబర్స్మెంట్ పై ఆధారపడి దాదాపు 15 లక్షల మందికి పైగా విద్యను అభ్యసిస్తున్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం స్కాలర్ షిప్ తక్షణమే విడుదల చేయాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ హనుమకొండ జిల్లా కన్వీనర్ ఆరేపల్లి సుజిత్, వరంగల్ మహానగర్ కార్యదర్శి తాళ్ల పెళ్లి అరుణ్ , జోనల్ ఇంచార్జ్ పరిచర, శ్రీనివాస్, శ్రీశాంత్, ఎస్.ఎఫ్.డి కన్వీనర్ రోహిత్, వివేక్ , కావ్య, అంజలి, అబ్దుల్ తదితర నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కులగణ సర్వేను పరిశీలించిన అధికారులు



చిట్యాల, నవంబర్ 6 మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేను బుధ వారం స్థానిక అధికారులు పరిశీలించారు. మండల కేంద్రంలో ఎమ్యునరేటర్లు ఇంటింటికి చేపట్టిన కుల గణన సర్వేను స్థానిక తహశీల్దార్ నల్లబెల్లి హేమ, ఎంపీడీవో జయశ్రీ లు పాల్గొని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల గనలలో ప్రతి ఇంటింటికి వెళ్లి కుటుంబ సభ్యుల అన్ని వివరాలు సమగ్రంగా సేకరించాలని వారు సూచించారు. మండలంలోని 26 గ్రామ పంచాయతీలో కులగణన సర్వే గ్రామాల్లోని ప్రతి ఇంటింటికి వెళ్లి 75 ప్రశ్నలతో కూడిన ఫారమును సంబంధిత అధి కారి యజమానితో సమాచారం తెలుసుకొని పూర్తి చేస్తున్నారు. నూతన గ్రామ పంచాయతీగా ఏర్పడిన రామచంద్రపురం లో అధికారులు సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ గీతారెడ్డి, ఏఎస్ఓ సాయికిరణ్, ఉపాధ్యాయుడు గోపగాని భాస్కర్, గ్రామ కార్యదర్శి రవికుమార్ పాల్గొన్నారు.

## కులగణన కార్యక్రమాన్ని

## ప్రారంభించిన తహసిల్దార్ కే రాజు



నెల్లికుదురు నవంబర్ 6 మేజర్ న్యూస్(సూర్య): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కులగణన కార్యక్రమాన్ని బుధవారం మండలంలోని బ్రాహ్మణ కొత్త పెల్లి స్పెషల్ ఆఫీసర్ నెల్లికుదురు తహసిల్దార్ కోడిచింతల రాజు కులగణన కార్యక్రమాన్ని అధికారులతోకలిసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ కులగణన సర్వేలో ఎటు వంటితప్పులు లేకుండా విధి విధానాలు పాటించాలనిఅధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలోమాజీ వైస్ ఎంపీపీ జెల్లవెంకటేష్, గ్రామస్తులు పెరుమాండ్ల మల్లేశం, చెన్న బోయిన శ్రీనివాస్, ఉపాధ్యాయులుఅంగన్వాడి టీచర్లు తదితరులు ఉన్నారు.

## సర్వేలో పద్మశాలి కులాన్ని

## స్పష్టంగా నమోదు చేయించాలి

### మాజీ ఎంపీపీ బాసాని చంద్రప్రకాష్



శాయంపేట, నవంబర్ 6, ( సూర్య న్యూస్) : కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నెల 6 నుంచి 20 వరకు చేపడుతున్న కుల గణన సర్వేలో పద్మశాలి కులస్తులు అందరూ పద్మశాలి కులాన్ని ఎన్యుమరేటర్లతో స్పష్టంగా నమోదు చేయించుకోవాలని మాజీ ఎంపీపీ బాసాని చంద్రప్రకాష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన బీసీ డిక్లరేషన్ లో భాగంగా ప్రతి కుటుంబానికి కుల గణన సర్వే చేపడుతుందని అన్నారు. పద్మశాలి కులస్తులందరూ కాలం 7లో నేతకాని చాలా అని రాయించకుండా పద్మశాలి అని నమోదు చేయించాలని సూచించారు. కులం పేరును స్పష్టంగా నమోదు చేయించాలని అన్నారు. కుల గణాలలో పద్మశాలి కులస్తుల జనాభా కూడా ప్రభుత్వానికి తెలుస్తుందన్నారు. జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు పెరిగి అవకాశం ఉంటుందని, దీంతో అర్హులందరికీ అవకాశం లభిస్తుందని మాజీ ఎంపీపీ తెలిపారు.



## ఇంటర్నెట్ సేవలు గ్రామీణ ప్రాంతాలకు విస్తరించాలి

**జిల్లాలో నూరు శాతం సాచురేషన్ మోడ్‌లో**

**అంతర్జాల సేవలు అందించాలి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



భూపాలపల్లి సూర్య ప్రతినిధి నవంబర్ 06 మేజర్ న్యూస్:ఇంటర్నెట్ సేవలు గ్రామీణ ప్రాంతాలకు విస్తరించాలని జిల్లాలో నూరు శాతం సాచురేషన్ మోడ్ లో అంతర్జాల సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. బుధవారం అంతర్జాల నెట్ సేవలపై బిఎస్ఎన్ఎల్, జియా, ఎయిర్ టెల్ తదితర సర్వీస్ ప్రొవైడర్ల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల కు ఇంటర్నెట్ సేవలు విస్తరించడం అత్యంత కీలకమని, ఈ లక్ష్యాన్ని సాధించేందుకు సర్వీస్ ప్రొవైడర్లు, అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు అన్ని ఆన్లైన్ సేవలు సులభంగా అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ విధానాలు ప్రతి వ్యక్తికి చేరేలా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. పలిమేల, మహాదేవపూర్, మహా ముత్తారం మండలాల్లో నెట్ వర్క్ సమస్య ఉందని టవర్లు ఏర్పాటుకు అటవీశాఖ అనుమతులు జారికి చర్యలు తీసుకుంటామని జిల్లా స్థాయి కమిటీ సమావేషం నిర్వహిస్తామని తెలిపారు. జిల్లాలో 189 గ్రామ పంచాయతీలకు అంతర్జాల సేవలు అందుబాటులో ఉన్నాయని మిగిలిన గ్రామ పంచాయతిలకు సేవలు అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, సిపిఓ బాబురావు, బీఎస్ఎన్ఎల్, జియో, ఎయిర్ టెల్ సర్వీస్ ప్రొవైడర్లు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలని పరిశీలించిన అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్



బచ్చన్నపేట తరీగొప్పుల, నర్మెట్ట, బచ్చన్నపేట మండలాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ సందర్శించి పరిశీలించారు .ఈ సందర్బంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.రైతుల దగ్గర నుండి కొనుగోలు చేసిన వరి ధాన్యం త్వరితగతిన ట్యాగ్ చేసిన మిల్లులకి తరలించాలన్నారు.కొనుగోలు వివరాలని ఓపిఎం ఎస్ సైట్ లో ఎప్పటికప్పుడు నమోదు చేసి ఆయా రైతుల అకౌంట్ లలో డబ్బులు జమ అయ్యేలా చూడాలన్నారు ప్రతీ కొనుగోలు కేంద్రాలలో సరిపడా టార్పాలిన్, తేమ శాతం కొలిచే పరికరాలు, రైతులకు మౌలిక సదుపాయాలు ఉండాలని నిర్వాహకులని ఆదేశించారు .అనంతరం తరీగొప్పుల మండలం లోని అబ్దుల్ నాగారం లో జరుగుతున్న సమగ్ర సర్వే తీరును పరిశీలించి అధికారులకు తగు సూచనలను ఇచ్చారు. ఈ కార్యక్రమం లో మండలాల బచ్చన్నపేట తహసీల్దార్ ప్రకాష్ రావు అధికారులు,కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు.

# సన్నరకం ధాన్యం బోనస్ విషయంలో అపోహలొద్దు

## హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ ప్రతినిధి, నవంబర్ 06, మేజర్ న్యూస్: సన్న రకం ధాన్యానికి సంబంధించి ప్రభుత్వం ప్రకటించిన బోనస్ విషయంలో ఎలాంటి అపోహలొద్దని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు.బుధవారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ గోదాం వద్ద డిఆర్డిఏ ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతులు ఆరబోసిన ధాన్యాన్ని కలెక్టర్ పరిశీలించారు. వరి కోతలు, ధాన్యం గురించి స్థానిక రైతులతో కలెక్టర్ మాట్లాడారు. ఆరబోసిన ధాన్యంలో తేమశాతాన్ని పరిశీలించారు. కొనుగోలు కేంద్రానికి ఇప్పటివరకు వచ్చిన ధాన్యం గురించిన వివరాలతో పాటు సుమారుగా ఎంత ధాన్యం రానుందనే వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సన్న దొడ్డు రకం దాన్యం ఎంత మేరకు వచ్చిందని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వాతావరణ వివరాలను రైతులకు తెలియజేస్తున్నారా అని అధికారులను అడిగి తెలుసు కున్నారు. రైతులు సన్న రకం ధాన్యం బోనస్ అంశాన్ని గురించి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా దానిపై కలెక్టర్ వివరణ ఇచ్చారు.అనంతరం మీడియాతో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని పరిశీలించినట్లు తెలిపారు. ఈ ధాన్యం కొనుగోలు కేంద్రానికి ఎక్కువ శాతం సన్న రకం దాన్యం వస్తుందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకే ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభమైందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసిన 8 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మిల్లులకు తరలించినట్లు తెలిపారు . ఈ





ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా కొనుగోలు చేసిన అనంతరం దాన్యాన్ని వెంటనే తరలించేందుకు మిల్లుల ట్యాగింగ్ తో పాటు గోదాంల ట్యాగింగ్ కూడా చేసినట్లు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 154 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయగా వందకు పైగా దాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేపట్టినట్లు చెప్పారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ప్యాడి క్లీనర్ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పెద్ద కేంద్రాలలో డ్రయ్యర్లను కొనుగోలు చేసేందుకు ఆదేశాలు ఇచ్చామని, డ్రయ్యర్ల ను ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులోకి తీసుకురావడం వలన నిబంధనల మేరకు మాయిశ్చర్ రావడానికి అవకాశం ఉన్నందున ఈసారి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వీటిని వినియోగిస్తున్నట్లు తెలిపారు. సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం ప్రకటించిన బోనస్ రూ. 500లు ఓపీఎంఎస్ ట్యాబ్ ఎంట్రీ అయిన వెంటనే సంబంధిత రైతుల ఖాతాల్లో నేరుగా జమ అవుతాయని పేర్కొన్నారు. సన్న రకం ధాన్యానికి సంబంధించిన బోనస్ విషయంలో ఎలాంటి అనుమానాలు, అపోహలకు పోవద్దన్నారు. హనుమకొండ జిల్లాలో కమలాపూర్, ఎల్కతుర్తి, ధర్మసాగర్, వేలేరు మండలాల్లో చాలావరకు వరి కోతలు పూర్తయ్యాయని, ఈ మండలాల నుండే ఎక్కువ ధాన్యం వస్తుందన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబంధించి పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. వరి కోతలు పూర్తి చేసుకుని ముమ్మరంగా ధాన్యం రానున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో డిఆర్డిఓ నాగ పద్మజ, తహసిల్దార్ జగత్ సింగ్, వ్యవసాయ, డిఆర్డిఏ అధికారులు పాల్గొన్నారు.

# మంజూరైన అభివృద్ధి పనులను వెంటనే గ్రౌండింగ్ చేయాలి

## పనులలో నాణ్యతతో ఉంటేనేబిల్లులచెల్లింపు

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు, సూర్య ప్రతినిధి నవంబర్ 6 (మేజర్ న్యూస్): మంజూరైన అభివృద్ధి పనులను వెంటనే గ్రౌండింగ్ చేయాలనీ, అభివృద్ధిపనులలో నాణ్యతతో ఉంటేనే బిల్లులచెల్లింపు జరుగుతోందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పేర్కొన్నారు. బుదవారం కలెక్టర్ తన ఛాంబర్లో ఐటిడిఏ అధికారులతో బిటి రోడ్లు, విద్య మౌలిక సదుపాయాలు, ఎన్ హెచ్ ఎం సబ్ సెంటర్లు, గ్రామ పంచాయతీ భవనాలు, డిఎంఎఫ్టి గ్రాంట్లు, అభివృద్ధిపనుల పై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఐటిడిఏ పరిధిలో మంజూరైన అభివృద్ధి పనులు, ఎన్ని గ్రౌండింగ్ అయినవి, పెండింగ్ ఎన్ని ఉన్నవి వాటికి గల కారణాలను తెలుసుకున్నారు.మంజూరైన రోడ్ల పనులను నాణ్యత ప్రమాణాలు లోపించకూడ పూర్తి చేయాలని ఆదేశించారు. ఎంబి రికార్డ్ ప్రకారమేబిల్లులు మంజూరు చేయడం జరుగుతుందని, నాణ్యతతో లోపం ఉంటేబిల్లులలో కోతలు విధిస్తామని అన్నారు.పనులు నిర్దిష్ట



గడువులోగాజరిగేలా ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో నిత్యం పర్యవేక్షించాలని ఆదేశించారు. గ్రౌండింగ్ కానీ పనులను టెండర్ ప్రక్రియ పూర్తి చేసి ఈ నెల 30 తేదీ లోపు పనులను ప్రారంభించాలని కలక్టర్ సూచించారు. ఈ సమావేశం లో ట్రైబల్ వెల్ఫేర్ ఈ ఈ వీరభద్రమ్, ఎస్ ఓ రాజ్ కుమార్, డిఈలు, ఏఈ లు, తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ మరియు సైబర్ క్రైమ్ పై అవగాహన సదస్సు

### సిఐ సాయి రమణ ,ఎస్ఐ రఘుపతి

### సైనిక ప్రిన్సిపాల్ సురేందర్



ఖానాపూరం నవంబర్ 06,సూర్య మేజర్ న్యూస్ : అశోక్ నగర్ సైనిక్ స్కూల్లో విద్యార్థులకు ప్రిన్సిపల్ గట్ల సురేందర్ అధ్యక్షతన డ్రగ్స్ మరియు సైబర్ క్రైమ్లపై అవగాహన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా దుగ్గొండి సిఐ సాయి రమణ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నేటి యువత రిలాక్సేషన్ కోసం సిగరెట్తో మొదలై గంజాయి మరియు ఇతర డ్రగ్స్ కు బానిసలు అవుతున్నారని దాని ద్వారా వారి ఆరోగ్యం పాడవడమే కాకుండా ఆ దురలవాట్ల నుండి బయటపడలేకపోతున్నారని తెలిపారు. రిలాక్సేషన్ కోసం యోగా, మెడిటేషన్, కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్ తదితర ఆటలపై దృష్టి పెడితే ఆరోగ్యంతో పాటు మానసికం గా బాగుంటారని సూచించారు. అదేవిధంగా మొబైల్ ఫోన్ వినియోగం వలన దొంగను స్వయంగా మనమే ఇంటికి ఆహ్వానిస్తున్నామని ఎన్నో ఉదాహరణల ద్వారా వివరించడం జరిగింది. ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ తదితర సోషల్ మీడియా సైట్ల ద్వారా ఎన్నో మోసాలకు గురవడంతో పాటు వివిధ రకాల కేసులు మరియు కోర్టులకు హాజరవుతూ యువత కెరియర్ని పాడు చేసుకుంటున్నారని సూచించారు. ఈ విధమైన మోసాలు జరిగినప్పుడు టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి కాల్ చేసినట్లయితే పరిష్కారాలు దొరుకుతాయని తెలియజేశారు. విద్యార్థులందరు కెరియర్ పైన దృష్టి పెట్టి వ్యక్తిగతంగా ఎవరికి వారు క్రమశిక్షణగా తయా రవుతే ఇలాంటి మోసాలకు చిక్కకుండా ఉండడంతో పాటు దేశ రక్షణలో భాగస్వాములు అవుతారని సూచించారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ ఎస్సై రఘుపతి, సైనిక్ స్కూల్ డైరెక్టర్ శ్రీనివాస స్వామి ఇతర పోలీస్ మరియు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొనడం జరిగింది అని తెలియజేశారు.

## కుల గణన సర్వేను పరిశీలించిన అధికారులు



నవంబర్ 6 సూర్యా మేజర్ న్యూస్: పెద్ద వంగర మండలంలోని ఉప్పెర గూడెం గ్రామంలో ఇంటింటా సర్వేను పరిశీలించిన అధికారులు ఎంపీడీవో వేణుమాధవ్ పెద్దవంగర తహసిల్దార్ వి మహేందర్ ఇంటింటా సర్వేలో పాల్గొన్నారు ఇట్టి సర్వేలో పూర్తి కుటుంబ వివరాలు సమగ్రంగా సేకరించాలని సూచించారు కుల గణన సర్వే గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్లి 75 ప్రశ్నలతో కూడిన పారంను సంబంధిత అధికార యజమానితో సమాచారం తెలుసుకొని పూర్తి చేస్తున్నారు ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ టీచర్స్ మరియు అంగన్వాడీ టీచర్లు వివోఏలు పాల్గొన్నారు

## సమగ్ర సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

### డీపీవో నాగపూరి స్వరూప



స్టేషన్ ఘనపూర్, నవంబర్6,మేజర్ న్యూస్(సూర్య): సమగ్ర సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని డీపీవో నాగపూరి స్వరూప అన్నారు. సమగ్ర సర్వే లో భాగంగా అధికారులు ఇంటింటికి స్టిక్కర్లు వేస్తున్న క్రమంలో బుధవారం జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండల పరిధిలోని అలాగే చిల్పూర్ మండల పరిధిలో పలుగ్రామాలను డీపీవో సందర్శించి స్టిక్కరింగు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో సమావేశమై ఇంటింటి సర్వేలో తప్పులు దొర్లకుండా చూడాలని తెలిపారు.ప్రతి రోజు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఇతర సిబ్బంది మధ్యాహ్నం నుంచి ఉపాధ్యాయ సిబ్బంది ఇంటింటికి స్టిక్కర్లు వేయాలని సూచనలు చేశారు.తహసిల్దార్ కు కొన్ని గ్రామాలుఎంపీడీఓ కు కొన్ని గ్రామాలు,ఎంపీవో కు కొన్ని గ్రామాలు కేటాయించి వారిపై మండల స్పెషల్ ఆఫీసర్ గా పరిశీలన చేయడం జరుగు తుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో విజయశ్రీ,ఇరిగేషన్ ఏఈ యాసర్, ఎంపీవో నర్సింగరావు, పంచాయతీ కార్యదర్శి చుక్క లింగయ్య,తిరునగరి శ్రీకాంత్,నర్మద,సూపర్వైజర్ సంధ్యారాణి,జూనియర్ అసిస్టెంట్ సుమలత,శ్రీనివాస్, మంజుల, కంప్యూటర్ ఆపరేటర్ గిరివేని రాజు,నాగరాజు, ఎన్యుమారేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## చిరబోయిన అజేందర్ కుటుంబానికి అండగా నిలిచిన సబ్బండ వర్గాలు

### రూ. 1 లక్ష 6 వేలు అంజలి పేరున పోస్టల్ డిపాజిట్

### ధన్యవాదాలు తెలిపిన కుటుంబ సభ్యులు



చెన్నారావుపేట నవంబర్ 6 (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన చిరబోయిన అజేందర్ ఇటీవల గుండెపోటుతో మరణించాడు. కుటుంబ సభ్యుల ఆర్థిక పరిస్థితి తెలుసుకొని గ్రామంలోని ఉద్యోగ, వ్యాపార వ్యవసాయదారులు 41 వేల 651 రూపాయలను , మెపా (ముదిరాజ్ ఎంప్లాయ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ) 24 వేల 518 రూపాయలు, బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ సభ్యులు 12 వేల 610, భీమండి ఫ్రెండ్స్ 25 వేలు, భవన నిర్మాణ కార్మికులు 2200 రూపాయలను సబ్బండ వర్గాలు కలిసి రాజేందర్ కుమార్తె అంజలి కి పోస్ట్ డిపాజిట్ 1 లక్ష 6 వేల రూపాయలు జమ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగి, గ్రామస్తుడు, మెపా వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే అజేందర్ మరణించడం చాలా బాధాకరమన్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా అందరిని ఆప్యాయంగా పలకరించే అజేందర్ మన మధ్యలో లేకపోవడం దురదృష్టకరమని ఆవేదన చెందారు. వారి కుటుంబ సభ్యులకు మిత్రులు గ్రామస్తులు కులస్తులు అందరూ ఎల్లవేళలా అండగా ఉంటామని తెలియజేశారు. కలాం ఫౌండేషన్ కార్యదర్శి పరికి మధుకర్ మాట్లాడుతూ చిన్న వయసులోనే ఆజేందర్ చనిపోవడం చాలా దురదృష్టకరమని అన్నారు. అతని పిల్లలకు విద్య పరంగా పూర్తిస్థాయి సహకారం ఫౌండేషన్ అందిస్తుందని తెలియజేశారు భీమండి ఫ్రెండ్స్ గ్రూప్ సభ్యులు మెరుగు కుమార్ మాట్లాడుతూ చిన్నప్పటి నుండి కష్టాలను అనుభవిస్తూ బతుకుదెరువు కోసం 20 సంవత్సరాలు భీమండిలో కూలి పని చేశామని, మా తోటి మిత్రుడు చనిపోవడం చాలా దురదృష్టకరమని బాధాకరమని ఆవేదన చెందారు. మేస్త్రి సంఘం మిత్రులు మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి లేబర్ కు సంబంధించిన ఆర్థిక లావాదేవీలు చూసుకుంటామని అన్నారు. మెపా రాష్ట్ర కార్యదర్శి దండు చిరంజీవి, చిరుత వెంకటేశ్వర్లు సంయుక్తంగా మాట్లాడుతూ పిల్లల చదువుకు మెపా బాధ్యత వహిస్తుందని అన్నారు. అనంతరం అజేందర్ భార్య శ్రావణి మాట్లాడుతూ మా కుటుంబానికి సహకారం అందించిన సబ్బండ వర్గాలకు కృతజ్ఞతలు తెలిపారు. చివరగా కుటుంబ సభ్యులు దాతలు అందరు కలిసి అజేందర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కులస్తులు, గ్రామ ఉద్యోగ వ్యాపార వ్యవసాయదారులు కొన్ రెడ్డి సాంబ రెడ్డి, రుద్రరాజు, పోగుల అశోక్, కాసాని రవి, కుక్కల రవి, పులి రాజ్ కుమార్, మెపా రాష్ట్ర నాయకులు దండు చిరంజీవి, నీరటి రాజు, చిరుత వెంకటేశ్వర్లు, దుండి అశోక్,బీవండి మిత్రులు మెరుగు కుమారస్వామి, అందె సత్యం, యాదగిరి, రవి అనిల్, రాజు, గ్రామ కులస్తులు చిరబోయిన భిక్షపతి,చిరబోయిన యాకయ్య,చెలుకలపెల్లి పెద్ద వీరస్వామి,చెలుకలపెల్లి చిన్న వీరాస్వామి,ఈర్ల పెద్ద రమేష్, పులి రాజ్ కుమార్ ,పులి చేరాలు, ఈర్ల వీరాస్వామి, చెలుకలపెల్లి ఐలుమల్లు, బండారి ఐలుమల్లు లతో పాటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కులగణలలో శాస్త్రీయంగా నిర్వహించాలి



చిట్యాల, నవంబర్ 6 మేజర్ న్యూస్: ప్రభుత్వం నిర్వహిస్తున్న కులగణలో యాదవ జనాభాను శాస్త్రీయంగా స్పష్టంగా నిర్వహించాలని మండల యాదవ సంఘం అధ్యక్షులు మరి నరేష్ యాదవ్ కోరారు. బుధ వారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ బీసీలలో యాదవులు అత్యధిక జనాభా కలిగి ఉన్నప్పటికీ రాజకీయంగా, ఆర్థికంగా, విద్య, సామాజికంగా వెనుకబడి ఉన్నారని అన్నారు. కులగనన సర్వే ఫారం 7 లో గొల్ల తదితర ఉపకులాలను చేర్చకుండా యాదవులు తమ పేరును చివరన యాదవ గా నమోదు చేసుకోవాలని సూచించారు. కులగణన సర్వేను ఒకే చోట కాకుండా ప్రతి ఇంటింటికి వెళ్లి పూర్తి వివరాలు సేకరించాలని తప్పులు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో బుట్టి ఉపేందర్, వేముల హరీష్, బుర్రి తిరుపతి, గొర్రె అనిల్, గజ్జి రవి పాల్గొన్నారు.

## మిరపలో కొమ్మ కుళ్ళు నివారణకు

# యాజమాన్య పద్ధతులు పాటించాలి



### మండల వ్యవసాయ అధికారివినయ్ కుమార్

నర్సింహులపేట నవంబర్ 6 సూర్యా మేజర్ న్యూస్. మిరపలో కొమ్మ కుళ్ళు నివారణకు యాజమాన్య పద్ధతులు పాటించాలి మండల వ్యవసాయ అధికారి వినయ్ కుమార్. బుధవారం మండలంలోని పిచ్చి రామ్ తండా గ్రామంలో మిరప తోటలను మండల వ్యవసాయ అధికారి గంధం వినయ్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో మిర్చిలో కాండం కుళ్ళు తెగులును మరియు కొమ్మ కుళ్ళు తెగులు ఎక్కువగా గమనించడం జరిగింది. ఈ కాండం కుళ్ళు తెగులు సోకిన మొక్కలలో భూమిపై భాగంలో కాండం మొదలు భాగంలో కాండంపై తెల్లగా బూజు వంటి పదార్థం కనిపిస్తుందనీఆయన అన్నారు.దీని నివారణకు మొక్క తడిచేలా మెటలాక్సిల్ 3.3 శాతం క్లోరోతాలోనిల్ 33.1 శాతం లీటరు నీటికి రెండు మిల్లీలీటర్ల చొప్పున పిచికారీ చేయాలనీ, దీనితోపాటు కాపర్ హైడ్రాక్సైడ్ ను లీటర్ నీటికి రెండు గ్రాముల చొప్పున కలిపి మొక్క మొదలు భాగంలో (డ్రెంచింగ్) బాగా తడిచేలా పోయాలనీ సూచించారు.

కొమ్మ కుళ్ళు తెగులు కి మెటీరం 55 శాతం ప్లస్ ఫైర్ క్లోరోస్ట్రోబిన్ 5 శాతం డబ్ల్యూ జి ఎకరానికి 500 గ్రాములు స్ప్రే చేసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## టీచర్ల అక్రమ డిప్టేషన్లు రద్దు చేయాలి

### టిపిటిఎఫ్ వేలేరు మండల అధ్యక్షులు గంటే సదయ్య



వేలేరు నవంబర్ 06 సూర్య న్యూస్: మండల కేంద్రం వేలేరులో తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మండల సబ్ కమిటీ సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సదయ్య మాట్లాడుతూ వేలేరు మండలంలోని ఎంపీపీఎస్ ఎర్రబెల్లి తండాఉపాధ్యాయురాలు పెద్ది శ్రీదేవి, ఎర్రబెల్లి ఉపాధ్యాయురాలు కే రమాదేవి, ఎంపీపీ ఎస్ వేలేరు ఉపాధ్యాయురాలు ఏ మాధవి లు జిల్లా కేంద్రంలోని గౌట్ హైస్కూల్ జులైవాడలో పెద్ది శ్రీదేవి, గౌట్ ప్రాక్టీసింగ్ స్కూల్ హన్మకొండలో ఏ మాధవి, కే రమాదేవిలు అక్రమంగా డిప్యూటేషన్లు పొంది విధులు నిర్వహిస్తున్నారన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం విధులు నిర్వహిస్తున్న మండలంలో సర్దుబాటు చేసిన అనంతరం సమీప మండలాలకు సర్దుబాటు చేయాలి. కానీ వారి స్వలాభం స్వార్థం కొరకై పలుకుబడిని ఉపయోగించి పై అధికారుల అండదండలతో పట్టణంలోని హనుమకొండ మండలంలో డిప్యూటేషన్ పొందడం సరి అయింది కాదన్నారు. వారిని సొంత పాఠశాలలో కానీ, అదే మండలంలో కానీ విధులు నిర్వహించే విధంగా విద్యాశాఖ ఉన్నత అధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేని ఎడల హనుమకొండ డిఇవో కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి భూక్య హరిలాల్, ఉపాధ్యక్షులు వెంకటస్వామి, జిల్లా కౌన్సిలర్లు ఎండి అబ్దుల్ సత్తార్, డి సదానందం, కార్యదర్శి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కుల గణనలో 'ఎరుకల' కులస్థులంతా పాల్గొనాలి

### ఏకలవ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసి కూతడి కుమార్ ని చైర్మన్ గా నియమించాలి

### ఎరుకుల సంఘం జిల్లా అధ్యక్షులు దుగ్యాల స్వామి



రేగొండ, నవంబర్ 06(మేజర్ న్యూస్ సూర్య): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నవంబర్ 6 నుండి 21 వరకు ప్రతిష్టాత్మాకంగా నిర్వహి స్తున్న సమగ్ర కుల గణన లో ఎరుకల కులస్తులంతా స్వచ్ఛందంగా పాల్గొనాలని తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం జయశంకర్ భూపా లపల్లి జిల్లా అధ్యక్షులు దుగ్యాల స్వామి ఎరుకల కులస్తులందరికీ ఒక ప్రకటనలో పిలు పునిచ్చారు.బుధవారం రేగొండ మండల కేంద్రంలో ఆయన మా ట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ఎరుకల కులస్తులం దరికీ రాష్ట్రంలో ప్రత్యేక ఏకలవ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసి దానికి రాష్ట అధ్యక్షులు అయినా కూతడి కుమార్ ని చైర్మన్ గా నియమించాలని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం జయశంకర్ భూపాలపల్లి కమిటీ తరపున విజ్ఞప్తి చేశారు. బుధవారం నుండి చేపట్టిన కుల గణన లో ఎరుకల కులస్తులు ఏలాంటి సందేహాలకు అపోహాలకు తావు లేకుండా స్వచ్ఛందంగా పాల్గొని ఎరుకుల వృత్తి పందుల పెంపకం అని, మన బాష కుర్రు, తెలుగు అని అలాగే అధికారులు అడిగే దాదాపు 75 ప్రశ్నలకు సరైన సమాధానాలు చెప్పాలన్నారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరూ ఎరుకల కులం,ఉప కులం వివరాలను ఖచ్చితంగా తెలియజేయాలని కోరారు .అలాగే కుల గణన సర్వే ఒక నెలలో పూర్తయిన వెంటనే స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ని బట్టి అన్ని స్థానాల్లో బరిలో ఉండాలని సూచించారు.



## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

రాయపర్తి, నవంబర్ 6( మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని కొత్తూర్,బందనపల్లి,రాగన్నగూడెం, కిష్టాపురం,మైలారం,బురహాన్ పల్లి గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకం ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను గ్రామ పంచాయితీ కార్యదర్శులు బిర్రు రాధిక,విజేందర్ ,శ్రీనివాస్, ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని విక్రయించాలని అన్నారు.కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హామ్యా నాయక్, మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి,సరికొండ కృష్ణారెడ్డి, నాగేశ్వరరావు ,గోవర్ధన్ రెడ్డి,భూక్య సమ్మయ్య, ఉల్లెంగుల యాదగిరి,సుదర్శన్ రెడ్డి,చిర్ర మల్లయ్య,ఓరుగటి వెంకన్న,బొమ్మెర కళ్యాణ్,పీరాని ప్రవీణ్,మరియు కొత్తూర్ గ్రామ పార్టీ అధ్యక్షులు కందికట్ల యాకయ్య, మైలరం గ్రామ పార్టీ అధ్యక్షులు ఐ రేడ్డి ఎల్లా రేడ్డి,మద్దెల వెంకన్నా,బురహాన్ పల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు ఇంతలా వీరారెడ్డి, బంధన పెల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు కిషన్, ప్రియాంక ,సరిత, స్వప్న, నవల తదితరులు పాల్గొన్నారు.

## 108లో ఉద్యోగ అవకాశాలు

చిట్యాల నవంబర్ 6 మేజర్ న్యూస్: ఈఎమ్ఆర్ఐ 108 అంబులెన్స్ వాహనాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూన్నట్లు ఉమ్మడి వరంగల్ జిల్లా 108 ప్రోగ్రాం మేనేజర్ శివకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నోనెల 7వ తేదీన భూపాలపల్లి జిల్లా 100 పడకల ఆసుపత్రిలోని 108 కార్యాలయంలో ఉదయం పది గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ పోస్టులకు ఎమ్ ఎల్ టి, డిఎంఎల్టీ, జిఎన్ఎమ్, ఏ ఎన్ ఎమ్, బిఎస్సి, బీజేడ్సి, బిఎస్సి నర్సింగ్, చేసి ఉన్న 30 ఏళ్ల లోపు వయస్సు వారు అర్హులని తెలిపారు. ఉద్యోగం సాధించిన అభ్యర్థులు రాష్ట్రంలో ఎక్కడైనా విధులు నిర్వహించడానికి సిద్ధంగా ఉండాలని కోరారు. ఆసక్తి గల అభ్యర్థులు వారి ఒరిజినల్ సర్టిఫికెట్లు, జిరాక్స్ సెట్ తో ఇంటర్వ్యూ లకు రావాలని ఆయన సూచించారు.

### ఆత్మీయ సమ్మేళనంకు రెడ్డి గాండ్ల కులస్తులందరూ

## అధిక సంఖ్యలో హాజరు కావాలి

### రెడ్డి గాండ్ల హడాక్ కమిటీ కన్వీనర్ వేమునూరి ప్రభాకర్ రెడ్డి



కాటారం, నవంబర్ 06, మేజర్ సూర్య న్యూస్: నేడు మండలంలోని బి ఎల్ ఎం గార్డెన్ లో తెలంగాణ రాష్ట్ర పార్టీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాశ్ రెడ్డి ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రెడ్డి గాండ్ల హడాక్ కమిటీ కన్వీనర్ వేము నూరి ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఆత్మీయ సమ్మేళనంకు రాష్ట్ర ఐటి పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుదిల్ల శ్రీను బాబు ఆత్మీయ సమ్మేళనకు వస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ . తెలంగాణ రాష్ట్ర పార్టీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ పదవిని రాష్ట్రమంత్రి శ్రీధర్ బాబు రెడ్డి గాండ్ల కులస్తునికి ఇవ్వడం అదృష్టమని అన్నారు. రాబోయే రోజులలో రెడ్డి గాండ్ల కులస్తులమందరం ఐక్యతంగా ఉండి మరిన్ని పదవులు వచ్చే విధంగా కష్టపడి పని చేయాలని కోరారు.ఆత్మీయ సమ్మేళనానికి రెడ్డి గాండ్ల కుల బాంధవులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు

# అణగారిన వర్గాలకు మేలు జరిగేలా సమగ్ర కుల గణన

**భూ నిర్వాసితులకు సిఎం చేతుల మీదుగా**

**100 గజాల స్థలం ఇప్పిస్తాం**

**పార్టీకోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు**

**కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలి**

**కాంగ్రెస్ పార్టీ నాయకులందరూ సర్వేలో పాల్గొనాలి**

**ప్రతిపక్షాల ఆరోపణలు తిప్పికొట్టాలి**

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**



గీసుగొండ నవంబర్ 6 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్ర సామాజిక ఆర్థిక,విద్యా,ఉపాధి,రాజకీయ సమగ్ర ఇంటింటి కుటుంబ కులగణన సర్వేతో పాటు,రాష్ట్రంలో చేపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను ప్రజల్లోకి బలంగా తీసుకొని పోవాలని పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి కాంగ్రేస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గీసుగొండ మండలంలోని ఎస్ ఎస్ గార్డెన్ లో బుధవారం జరిగిన గీసుగొండ,సంగెంమండలాలు,15,16,17 డివిజన్ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరిగినది.ఈ సమావేశంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర సామాజిక,



ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, గణన సర్వేపై అవగాహన కల్పిస్తూ కార్యకర్తలను చైతన్యం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ అణగారిన వర్గాలకు ఉపయోగపడే విధంగానే సమగ్ర కుల గణన కార్యక్రమం ఉంటుంది అని,కుల గణన జరిగితే కులంలో ఎందరు ఉన్నారో ఎవరికి ఏవిందంగా న్యాయం చేయగలమో అనే ఉద్దేశం తో ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు.తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకుంటూ వస్తుందని అందులో భాగంగా ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన మేరకు కుల గణన సర్వేను చేపట్టిందన్నారు. కుల గణన పై గతంలో చాలామంది మాట్లాడారే తప్ప ఆచరణలోకి తీసుకురాలేక పోయారన్నారు. కులగణన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులందరూ పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పై గత బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి 7 లక్షల కోట్లకు పైగా అప్పులు,49 వేల కోట్ల బకాయిలు భారం మోపిందన్నారు.కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు లభిస్తుందని, రానున్న సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని తెలిపారు.ప్రతిపక్ష పార్టీల నేతలు బరితెగించి అబద్ధాలు ప్రచారం చేస్తూ తప్పుడు ఆరోపణలు, విమర్శలు చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టించేలా మాట్లాడుతున్నారని వాటిని కార్యకర్తలు ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని అన్నారు మనం చేసిన కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ప్రతిపక్షాలు చేసిన తప్పుడు పనులను ఎత్తిచూపుతూ వాస్తాలను ప్రజలకు వివరించాలని కొరారు.రైతులు పండించిన సన్న వడ్లకు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ ఇస్తున్నామన్నారు. రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు.ఇప్పటి వరకు మొత్తం నియోజకవర్గంలో 101 కోట్ల 79 లక్షల 20 వేల 432 రూపాయలు నిధులు రాష్ట్ర ప్రభుత్వం నుండి కొన్ని మంజురై కొన్ని ప్రతిపాదనలో ఉన్నాయి. మరో 100 కోట్లకు పైగా నిధులతో నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటుకు మంజూరి తీసుకొని రావడం జరిగిందన్నారు.నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశములు కల్పించుటకు వారికి స్కిల్ డెవలప్ మెంట్ ప్రోగ్రామ్ ఇప్పించి జాబ్ మేళాను అతి త్వరలో చేపట్టబోవుచున్నాము.కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఆహ్వానించి భూములు కోల్పోయిన రైతులకు 100 గజాల స్థలం ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. త్వరలోనే వారికి ఇంటి స్థలాలు ఇవ్వబోతున్నామన్నారు.ఇందిరమ్మ ఇల్లు కూడా త్వరలోనే ఇప్పిస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

# పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి



**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**మండల కేంద్రంలో నూతన కార్యాలయం ప్రారంభం**

గణపురం(రూరల్) నవంబర్ 06 మేజర్ న్యూస్ సూర్య: పెన్షనర్లకు, సీనియర్ సిటిజన్స్ కు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని వారి సంక్షేమానికి కృషి చేస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ నూతన కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పింఛనుదారుల సమస్యలపై సీఎం రేవంత్రెడ్డితో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అనంతరం అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బోనాల రాజమౌళి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నారగాని దేవేందర్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటి వైస్ చైర్మన్ దూడపాక శంకర్, భూపాలపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్, మాజీ వైస్ ఎంపిపి విడిదినేని అశోక్, డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్, పెన్షనర్ అసోసియేషన్



జిల్లా ప్రధాన కార్యదర్శి కరుణాకర్ రావు, వరుణకుమారి, కంపాటి క్రిష్ణ మూర్తి, పుప్పాల రామారావు, నరహరి, భద్రయ్య, బోనాల శంకర్, సాంబశివారెడ్డి, మధుసూదన్ రెడ్డి, నాయకులు ముత్యాల రాజయ్య, సుంకరి సుధాకర్ రెడ్డి, బోయిని సాంబయ్య ముదిరాజ్, పోశాల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో మొదలైన కుటుంబ సమగ్ర సర్వే



రాయపర్తి నవంబర్ 6(మేజర్ న్యూస్ సూర్య): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కుటుంబ సమగ్ర సర్వేను మండలంలోని అన్ని గ్రామాలలో బుధవారం ఎన్యుమ లెటర్ లు గ్రామపంచాయతీ సిబ్బంది లు కలిసి ఇంటింటికి వెళ్ళి ఇంటి యజమానుల పేర్లు నమోదు చేసుకొని స్టిక్కర్లను అందజేశారు ఈ సందర్భంగా గ్రామాలలో జరుగుతున్న సర్వేను గ్రామాల ప్రత్యేక అధికారులు పరిశీలించారు గ్రామాల్లో సర్వే చేస్తున్న ఎన్యుమా లెటర్లకు గ్రామస్తులు సహకరించి వారి యొక్క కుటుంబ సమగ్ర సమాచారాన్ని తెలియపరచాలని వారు కోరారు సర్వే చేస్తున్న అధికారులు సక్రమంగా ఫామ్ నింపుతున్నారా లేదా అని ఆరా తీయాలన్నారు

## చిన్నారిని ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



రాయపర్తి,నవంబర్ 6 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని మైలారం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కోలా సంపత్ -అ నూష ల కూతురు రవిత్రేణి నూతన వస్త్ర ఫలపుష్పలంకరణ కార్యక్రమంలో బుదవారం రాష్ట్ర మాజీ మంత్రి,పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని చిన్నారిని ఆశివర్దించారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి,మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌస్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,ఉపాధ్యక్షుడు ఎండి నయీమ్,మండల నాయకులు ఎలామంచి శ్రీనివాస్ రెడ్డి, సంకినేని ఎల్లస్వామి,సాయి గౌడ్ పాల్గొన్నారు.

# బీసీ డిక్లరేషన్ కోసమే కులగనన కార్యక్రమం

## కెసిఆర్ ప్రభుత్వం చేసిన సర్వేలో తేలని ఫలితాలు

## భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

శాయంపేట,నవంబర్ 6,( సూర్య న్యూస్) : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన బీసీ డిక్లరేషన్ హామీ అమలుకోసమే ఈ నెల ఆరు నుండి 24 వరకు కుల గణన చేపడుతుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోకాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగాచేపట్టిన రాజకీయ, ఆర్థిక కుల గణన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సత్యనారాయణ రావు పాల్గొని ఇంటి డోర్ కు స్టిక్కర్లు అంటించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో ఎవ్వరు ఇచ్చేయని సాహసం తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరేషన్ హామీ అమలు కోసం కుల గణన చేపడుతుందనిగుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్రంలోమోడల్ గా చేపడుతున్నఈ కార్యక్రమానికి రాహుల్ గాంధీ హాజరయ్యారని, ఇదే స్ఫూర్తితో మిగిలిన రాష్ట్రాలలో కూడా కుల గణన చేపట్టనున్నట్లు తెలిపారు. కెసిఆర్ ప్రభుత్వం సమగ్ర సర్వే చేసిన పదేళ్లలో ఫలితాలు తేలలేదని అపహాస్యం చేశారు. మండలంలో 12,611 ఇండ్లలో 95 మంది ఎన్యుమరేటర్లు ఇంటింటికి వెళ్లి సర్వే చేస్తారని, స్థానిక ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు కూడా అధికారులకు పూర్తిస్థాయిలో సహకరించి సమగ్ర సర్వే చేయాలని సూచించారు. బీసీలకే కాకుండా సబ్బండ వర్గాలకు కూడా సర్వేలో 75 అంశాలను పూర్తిచేయాలని, సర్వేను బట్టి రిజర్వేషన్లు వర్తిస్తాయని అన్నారు. ఉద్యోగ అవకాశాలు కూడా వెలుగుపడతాయని అన్నారు. ప్రతిపక్షాల మాటలు పట్టించుకోవాల్సిన అవసరం లేదని, సర్వే అధికారులకు ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి, సిడిపిఓ, పరకాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి, అంగన్వాడి సూపర్వైజర్,పరకాల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి, మాజీ ఎంపీపీ బాసాని చంద్రప్రకాష్, నాయకులు చిందం రవి, బాసాని శాంత రవి, మార్కండేయ,దుభాసి కృష్ణమూర్తి, మారేపల్లి క్రాంతి, జిన్నా రాజేందర్ రెడ్డి, జైపాల్ రెడ్డి,నిమ్మల మహేందర్, రవిపాల్,వడ్డేపల్లి శ్రీనివాస్,వలి హైదర్,మారేపల్లి రాజేందర్,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,అంగన్వాడి టీచర్లు, ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.



# యెల్లంకి శోభారాణి కి ఘన నివాళ్లు

## కుటుంబ సభ్యులను పరామర్శించిన

## డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు



పరకాల, నవంబర్ 005, సూర్య న్యూస్ : పరకాల పట్టణానికి చెందిన యెల్లంకి శోభారాణి అనారోగ్యంతో మృతి చెందగా మంగళవారం పరకాల నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ పగడాల కాళీప్రసాద్ రావు శోభారాణి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట బిజెపి పట్టణ అధ్యక్షులు మార్త బిక్షపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి, 21 వార్డు కౌన్సిలర్ ఆర్పి జయంత్ లాల్, పాలకుర్తి తిరుపతి, మార్త రాజభద్రయ్య, శారద, దగ్గు విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మసాగర్ మండలంలో సమగ్ర కుటుంబ సర్వే

## సాయిపేటలో కార్యక్రమాన్ని ప్రారంభించిన

## జిల్లా పరిషత్ సీఈవో విద్యాలత

ధర్మసాగర్ నవంబర్ 6 (మేజర్ న్యూస్); రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా హనుమకొండ జిల్లా పరిషత్ సీఈవో విద్యాలత బుధవారం ధర్మసాగర్ మండలంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా సయిపేట గ్రామంలో సమగ్ర సర్వే నిర్వహిస్తున్న ఎన్యుమరేటర్స్, సూపర్వైజర్లతో సీఈవో మాట్లాడారు.ప్రభుత్వం తలపెట్టిన లక్ష్యాల వైపు మనమంతా పనిచేయాల్సిందని ఆమె కోరారు. ఈ సర్వే ద్వారా కుటుంబాల ఆర్థిక, రాజకీయ, సాంఘిక, భౌగోళిక పరిస్థితులను తెలియజేసే విధంగా ఫార్మేట్ ఉందని జాగ్రత్తగా గమనించి పొరపాట్లు జరగకుండ ఎన్యుమరేటర్స్ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మండలంలోని 19 గ్రామ పంచాయతీల్లో 96 మంది ఎన్యుమరేటర్లను ని యమించి వారి ద్వారా ఎంపీడీవో అనిల్ కుమార్ పర్యవేక్షణలో సమగ్ర సర్వే చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి కుటుంబం విధిగా ఈ సర్వేలో పాల్గొని కుటుంబం యొక్క స్థితిగతులను ఎన్యుమరేటర్స్ కి తెలియజేయాల్సిందిగా ఆమె కోరారు. సమగ్ర కుటుంబ సర్వేలో ప్రతి ప్రశ్నకు జవాబును పొందేలా కుటుంబాలతో మమేకమై విధులు నిర్వహించాలని ఆమె ఎన్యుమరేటర్లకు సూచించారు. 96 మంది ఎ న్యూమరేటర్లు విధి నిర్వహణలో చురుకుగా ఉన్నట్లయితే ప్రభుత్వం కోరుకుంటున్నా లక్ష్యాల వైపు వెళ్తామని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే అనిల్ కుమార్ ,ఎంపీఓ అఫ్జల్ ,ఏపీవో సంపత్ , ఏపీ ఎం అనిత, సమగ్ర కుటుంబ సర్వే ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.





# కుల గణన సర్వేను

## పరిశీలించిన మండల స్పెషల్ ఆఫీసర్



చెన్నారావుపేట నవంబర్ 6 (సూర్య మేజర్ న్యూస్): కుల గణన సర్వేను మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ పరిశీలించారు. మండలంలోని అమీనాబాద్, ఖాదర్ పేట గ్రామాలలో కుల గణన సర్వేలో భాగంగా ఇంటింటికి నిర్వహిస్తున్న స్టిక్కరింగ్ ప్రక్రియను ఆయన పరిశీలించారు. గ్రామాలలోని ప్రజలు సర్వేకు సహకరించాలని కోరారు. అనంతరం సర్వే చేస్తున్న ఎన్యుమరేటర్లకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఆయన వెంట చెన్నారావుపేట ఎంపీడీవో నల్ల శ్రీవాణి, పంచాయతీ కార్యదర్శులు నిట్టు, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారుల పొలం బాట



మంగపేట, నవంబర్ 6, సూర్య(మేజర్ న్యూస్):ములుగు జిల్లా మంగపేట మండలంలో విద్యుత్ అధికారులు బుధవారం పొలం బాట కార్యక్రమం నిర్వహించారు. విద్యుత్ శాఖ డిఈ పుల్ సం నాగేశ్వర్ రావు, ఏడిఈ సుధాకర్ , ఏఈ కృష్ణ రావు, సబ్ ఇంజనీర్ వెంకటేష్ మండలంలోని రాజుపేట తో పాటు తదితర గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా విద్యుత్ సరఫరా గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వ్యవసాయ బావులకు, బోర్లకు కెపాసిటర్లు పెట్టడం వల్ల కలిగే ఉపయోగాలు వివరించారు. కార్యక్రమంలో ఏఎల్ ఎం ప్రశాంత్, ఇస్సాక్, అన్ మ్యాన్ భాస్కర్, వెంకన్న మరియు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# రెవెన్యూ అదనపు కలెక్టర్ గా అశోక్ కుమార్

భూపాలపల్లి టౌన్ నవంబర్ 06 మేజర్ న్యూస్ సూర్య:రెవెన్యూ అదనపు కలెక్టర్ గా అశోక్ కుమార్ బుధవారం పదవి బాధ్యతలు చేపట్టారు. పదవి బాధ్యతలు చేపట్టిన అనం తరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ను కలిసి మొక్కను అందచేశారు. అనంతరం కలెక్టరేట్ ఏఓ ఖాజా మోహినుద్దీన్, సిబ్బంది అదనపు కలెక్టర్ కు మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు.



## నేటి మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మహిళలు తరలి రావాలి

### మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు పింగిలి ఉష



తొర్రూర్ నవంబర్ 06 మేజర్ న్యూస్ (సూర్య ) తొర్రూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నేడు తొర్రూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా హనుమాండ్ల తిరుపతిరెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు కోరిక బలరాం నాయక్ ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్ మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చంద్రారెడ్డి పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు అతిరథ మహారథులు హాజరవుతున్నారు కావున పాలకుర్తి నియోజకవర్గం లోని తొర్రూర్ రాయపర్తి పెద్దవంగర మండలాల కాంగ్రెస్ మహిళా నాయకురాళ్లు కార్య కర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రమాణ స్వీకార కార్యక్రమం విజయ వంతం చేయగలరని మహిళా తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు పింగిలి ఉష మనవి.

## నేడు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా సామా రామ్మూర్తి ప్రమాణ స్వీకారం



తొర్రూర్ నవంబర్ 06 మేజర్ న్యూస్ (సూర్య )నేడు తొర్రూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా ప్రమాణ స్వీకారం చేయుచున్న ఆర్య వైశ్య ముద్దుబిడ్డ సామా రామ్మూర్తి.మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డికి నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి కి కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలుపుతూ తన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి నాయకులు కార్యకర్తలు ఆర్య వైశ్య సహోదరులు ప్రింట్ %d%ఎలక్ట్రానిక్ మీడియా మీడియా సహోదరులు అందరూ తరలి వచ్చి కార్యక్రమం దిగ్విజయం చేయగలరని కోరనైనది.

## రైతులు వరి కోత సమయంలో జాగ్రత్తలు పాటించాలి

### ఏడి ఏ శ్రీనివాస్, ఏవో మాలిక్



గూడూరు,నవంబర్ 6 మేజర్ న్యూస్( సూర్య): రైతులు వరి కోత సమయంలో కొన్ని జాగ్రత్తలు పాటించాలని ఏ డి ఏ శ్రీనివాస్, ఏవో మాలిక్ లు సూచించారు.బుధవారం మండలంలోని పలు గ్రామాల్లోని వరి పంటను ఏ డి ఏ అజ్మీర శ్రీనివాస్,మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ మాలిక్ లు సందర్శించారు, వరి కోత సమయంలో రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలపై వారు మాట్లాడుతూ రైతులు,వరి కోత మిషన్ ఓనర్స్ డ్రైవర్స్ వరి కోత సమయంలో వరి చేను పూర్తిగా పక్వానికి వచ్చిన తర్వాత మాత్రమే కోయాలి (తాలు లేకుండా ఉంటుందని కోత మిషన్ ఉపయోగించే సమయంలో బ్లోయర్ ఆన్ లో ఉండాలని, కోత మిషన్ యొక్క ఆర్ పి యం 18-20 కు పైనే ఉండాలని,గేర్ స్పోట్ ( గేర్స్ నోట్ ) ఎ2నుంచి బి1 లో పెట్టి కోత కొనసాగించాలన్నారు. రైతులు ఈ సూచనలు పాటించడం ద్వారా, మీ వరి పంటలో తాలు, మట్టి గడ్డలు గడ్డి రాకుండా చూసుకోవచ్చు అని వారు అన్నారు ఈ కార్యక్రమంలోఏ ఈ ఓ మధు రైతులు పాల్గొన్నారు

# ఫిర్యాదుదారుల పట్ల మర్యాద పూర్వకము గా మెలగాలి



జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

### పెద్ద వంగర పోలీస్ స్టేషన్ ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ

పెద్దవంగర నవంబర్6, సూర్య మేజర్ న్యూస్ఫిర్యాదుదరుల పట్ల మర్యాద పూర్వకము గా మెలగాలని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అన్నారు.పెద్ద వంగర పాత పోలీస్ స్టేషన్ నూతన భవనంలోకి మార్చారు.ఈ సందర్బంగా బుధవారం పెద్ద వంగర పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని అన్నారు.ఫిర్యాదుదరుల పట్ల మర్యాదపూర్వకము గా మెలగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ డిఎస్పీ కృష్ణ కిషోర్, తొర్రూర్ సిఐ జగదీష్, పెద్దవంగర ఎస్.ఐ క్రాంతి కిరణ్, తొర్రూర్ ఎస్.ఐ ఉపేందర్, దంతాలపల్లి ఎస్. ఐ రాజు, నర్సింహుల పేట ఎస్.ఐ సురేష్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# బీసి కులగణనతో అంబరాన్నంటిన బీసీల సంబురాలు

### తెలంగాణ ప్రభుత్వానికి జలాభిషేకం
### తెలంగాణ బీసీ కులగణన దేశానికే ఆదర్శం
### బీసీలు తమ వివరాలు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి
### శంతన్ రామరాజు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి




మహబూబాబాద్, నవంబర్ 06, మేజర్ న్యూస్ (సూర్య):-తెలంగాణ రాష్ట్రంలో తొలిసారి బీసీ కులగణన నిర్వహిస్తున్న రాష్ట్రప్రభుత్వానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు జలాభిషేకం నిర్వహించారు. మహబూబాబాద్ లోని మున్నేరువాగులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే డా.బి.మురళీ నాయక్ ఫ్లెక్సీలకు పూజలు నిర్వహించి జలంతో అభిషేకం చేశారు.ఈసందర్బంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ గత డెబ్బయ్యేళ్ళుగా దేశ రాష్ట్ర ఆర్థిక రంగానికి ఆర్థిక వెన్నుముకగాహోవున్న బీసీలు అన్ని రంగాల్లో వెనుకబడి పోయారన్నారు. ముఖ్యంగా గత పది సంవత్సరాల కాలంలో బీసీలకు జరిగిన అన్యాయాన్ని రూపుమాపెందుకు కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టడం శుభపరిణామమని అన్నారు. విద్య, వైద్య, రాజకీయ పదోన్నతుల రంగాల్లో బీసీలు తీవ్ర అసమానతలు ఎదుర్కొంటున్నారని విచారం వ్యక్తంచేశారు. జనాభాలో సగానికి పైగా వున్న బీసీలు ఉత్పత్తి శ్రేణులుగా సంపదను సృష్టిస్తున్నా ఆర్థికంగా వెనుకబడే ఉన్నారన్నారని వాపోయారు. 119 బీసీ కులాల్లో చాలావరకు దుర్భర, కఠిక పేదరిక జీవితాన్ని అనుభవిస్తున్నారన్నారు. రుణాలు లేక ఉపాధిలేక, ప్రభుత్వం నుండి సహకారం అందాకా ఇన్ని రోజులూ ఇబ్బందికి గురయ్యారన్నారు. కనీసం ఈ కుల గణనతోనైనా బీసిలకు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కలుగుతాయని ఆశాభావం వ్యక్తంచేశారు. తెలంగాణ కుల గణన దేశానికే ఆదర్శమని కితాబిచ్చారు. అయితే ఈ కుల గణనకు కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధత కల్పిస్తేనే ప్రయోజనం ఉంటుందనే విషయం మరువొద్దన్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లతో బీసిలకు తీవ్ర అన్యాయం చేసిన మోదీ సర్కార్ ప్రస్తుత బీసీ కులగననకు చట్టభద్దత కల్పించి తన చిత్తశుద్దిని నిరూపించుకోవాలన్నారు. తద్వారా జనాభా దామాషా ప్రకారం స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ పెరగడంతో పాటు అన్ని రంగాల్లో బీసీలు ముందంజలో వుంటారని సంతోషం వ్యక్తంచేశారు. అదేవిదంగా దేశమంతా బిసిలకు అసెంబ్లీ, పార్లమెంట్ రిజర్వుడు స్థానాలు ఏర్పాటు చేసినప్పుడే సంపూర్ణ న్యాయం జరుగుతుందన్నారు.

ఏదేమైనా బీసీ కులగణన ద్వారా ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఘనత కాంగ్రెస్ పార్టీదని హర్షం వ్యక్తంచేశారు. వచ్చిన అవకాశాన్ని బీసీలు అందరూ వినియోగించుకొని మన హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులుహో కమ్మగాని కృష్ణమూర్తి, తోట వెంకన్న, చిర్రగోని ఉదయ్ ధీర్, కొండి సాయికిరణ్ నేత, గుంజె హన్మంతు, గంగాధరి బాలరాజు, రావిశెట్టి చంద్రశేఖర్, గంద్రాతి మల్లేష్, దేశరాజు కృష్ణ, గుండెల ప్రణయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి

కేసముద్రం,నవంబర్ 6, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలం ధన్నసరి గ్రామ మాజీ ఎంపీటీసీ ధరావత్ బాలు నాయక్ సోదరుడు,బిచ్చ నాయక్ తండాకు చెందిన ధరావత్ లక్ష్మణ్ నాయక్ గత రెండు రోజుల క్రితం మృతిచెందగా విషయం తెలుసుకున్న డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి బుధవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. అదేవిధంగా అర్పనపల్లి గ్రామానికి చెందిన భోగ అనిల్ సైతం ఇటీవల మరణించగా డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలను పరామర్శించి వారిలో డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి వెంట యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు గంధసరి శ్రావణ్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొల్లపెల్లి మహేందర్,బేరువాడ మాజీ సర్పంచ్ ముదిగిరి సాంబయ్య,ఉప సర్పంచ్ భీముడు, జూకంటి కుమారస్వామి,కల్లెం శ్రీనివాస్ రెడ్డి,మండల కార్యదర్శి, కాముని కుమారస్వామి మండల సహాయ కార్యదర్శి, ఎస్టీ సెల్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీరా రమేష్, లింగాల నేతాజీ మండల యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, జాటోత్ లక్ష్మణ్ మండల ప్రధాన కార్యదర్శి, పుట్ట ప్రభాకర్,బిచ్చ నాయక్ తండ మాజీ సర్పంచ్ గుగులోతు రాములు, గ్రామ పార్టీ అధ్యక్షులు గుగులోతు యాకూబ్, మాలు నాయక్, లాకావత్ భద్య, కంచ శ్రీను, బబ్బురు సతీష్, తగురు వెంకట నర్సు, గంధం సంతోష్, గంధసిరి వెంకన్న,అశోక్, బబ్బురు సందీప్, బుర్ర సుధాకర్,బోరెడ్డి వీరారెడ్డి, వెంకటేష్ పాల్గొన్నారు.



# శాస్త్రీయ దృక్పథం పెంపే చెకిముకి సంబురాల లక్ష్యం










### నవంబర్ 7 నుంచి జరిగే చెకుముకి సంబురాలను జయప్రదం చేయండి

### జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి

మహబూబాబాద్, నవంబర్ 06, మేజర్ న్యూస్ (సూర్య):-విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని వెలికి తీసి, సైన్స్ పట్ల ఆసక్తిని కలిగించడమే లక్ష్యంగా జన విజ్ఞాన వేదిక పనిచేస్తుందని, చిన్నారులను సైన్స్ లో మేటిగా నిలపడానికి, ప్రత్యేక కార్యక్రమాలను రూపొందించి, అమలు చేస్తూ, విశేషంగా కృషి చేస్తుందని, అందులో భాగంగా ప్రతి ఏటా చెకుముకి సైన్స్ సంబురాలు నిర్వహిస్తూ, విద్యార్థులను మండల, జిల్లా మరియు రాష్ట్రస్థాయికి తీసుకెళ్లి అభినందిస్తోందని, సమగ్ర శిక్ష, తెలంగాణ సహకారంతో, అన్ని యాజమాన్యాల పరిధిలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల్లో 2024-25 విద్యా సంవత్సరానికి 8వ, 9వ,10వ తరగతి విద్యార్థులకు పోటీలు నిర్వహించేందుకు జన విజ్ఞాన వేదిక మహబూబాబాద్ జిల్లా పూర్తి ఏర్పాట్లు చేసిందని జిల్లా ప్రధాన కార్యదర్శి, చొప్పరి శ్రీనివాస్ తెలిపారు.

**నాలుగు దశల్లో చెకుముకి సంబురాలు**

**150కి పైగా పాఠశాలలు 25వేలకు పైగా విద్యార్థులు**

చెకుముకి సైన్స్ సంబరాలు నాలుగు దశలలో అనగా పాఠశాల, మండల, జిల్లా రాష్ట్రస్థాయిలో నిర్వహిస్తామని, 8, 9, 10 తరగతులకు సంబంధించిన సామాన్య శాస్త్రము, గణితము, సాంఘిక శాస్త్రము, సమకాలీన సాంకేతిక అంశాలపై పోటీలు తెలుగు, ఆంగ్ల మాధ్యమాలలో ఉంటాయని, ఈ పోటీల్లో పాల్గొనేందుకు విద్యార్థులు, ప్రధానోపాధ్యాయులతో నమోదు చేసుకోవాలని, మొదట పాఠశాల స్థాయిలో నవంబర్ 7న ప్రతిభా పరీక్ష నిర్వహిస్తామని, ఇందులో నుంచి తరగతికి ఒకరి చొప్పున ముగ్గురు విద్యార్థుల జట్టును మండల స్థాయికి ఎంపిక చేస్తామని, ఎంపిక చేసిన టీమ్స్ తోనవంబర్ 21న మండల స్థాయి, అందులో ఎంపిక చేసిన టీమ్స్ తో నవంబర్ 28న జిల్లాస్థాయిలో పోటీల్లో పాల్గొంటాయని,విజేతగా నిలిచిన జట్టును డిసెంబర్ 14, 15, 16 తేదీల్లో ఆదిలాబాద్ కేంద్రంగా నిర్వహించే రాష్ట్రస్థాయికి పంపిస్తామని మహబూబాబాద్ జిల్లా చెకుముకి కన్వీనర్ ఆగుర్తి సురేష్ వెల్లడించారు.

**ఉపాధ్యాయులు చొరవ చూపాలి**

జన విజ్ఞాన వేదిక మరియు సమగ్ర శిక్ష, తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించే చెకుముకి సైన్సు సంబురాలను విద్యార్థులను భాగస్వామ్యం చేయడంలో ఉపాధ్యాయులు ప్రత్యేకంగా చొరవ తీసుకోవాలని, పాఠశాల స్థాయి నుంచి మొదలు జయప్రదం చేయాలని, రాష్ట్రస్థాయిలో జరిగే పోటీల్లోనూ సైన్స్ ప్రయోగాలు, సైన్స్ జాతర, మీటింగ్ సైంటిస్ట్, వైజ్ఞానిక పుస్తక ప్రదర్శనలు ఉంటాయని,విద్యార్థుల్లో విద్య, విజ్ఞానం వికాసం కోసం ఈ పోటీలు ఎంతో దోహదపడతాయని మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు, సాహితీ శ్రీనివాస్ పేర్కొన్నారు.

# ఆరోగ్య నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలి




### - పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

### - మరిపెడ వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి

### - జన వికాస సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

మరిపెడ,నవంబర్ 06,మేజర్ న్యూస్(సూర్య):పరిసరాల పరిశుభ్రత తోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని మరిపెడ ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి అన్నారు. బుధవారం మరిపెడ మండలంలోని ఎల్లంపేట స్టేజి వద్ద జన వికాస సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.ఇంటి లోపల,బయట పరిసరాలను శుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు.పగటి పూట కుట్టే దోమ వల్ల డెంగ్యూ జ్వరం వస్తుందన్నారు.ఈ దోమ మంచినీటి నిల్వల్లో వృద్ధి చెందుతుందని.దోమల నియంత్రణతో వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.ఇంటి పరిసరాల ప్రాంతాల్లో ఉండే కుండీలు, కూలర్లలో,ఉపయోగంలేని వస్తువుల్లో నీటి నిల్వలను తొలగించాలన్నారు.పరిశుభ్రతను ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలన్నారు. నేడు మనం తీసుకునే ఆహారం,వాతావరణంలో వస్తున్న మార్పులు,ఇతర కాలుష్యాల వలన ప్రతి ఒక్కరు అనారోగ్యాల బారిన పడుతున్నారని,ఇలాంటి పరిస్థితిలో ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వద్దని,ప్రతి ఒక్కరూ ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేసుకొని ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ప్రస్తుత సమాజంలో చాలా మంది బిజీ అయిపోయి ఆరోగ్యం పట్లశ్రద్ధ చూపడం లేదన్నారు. ఫలితంగా తక్కువ వయసులోనే బీపీ,షుగర్ వంటి వ్యాధుల బారిన పడుతున్నారన్నారు.నిత్యం వ్యాయమం చేయడం ద్వారా ఆరోగ్యంగా జీవించవచ్చునని హితవు పలికారు. సమతుల్య ఆహారంతీసుకోవాలని సూచించారు. ఆరోగ్య నియమాలను ప్రతిఒక్కరూ పాటించాలని కోరారు.అనంతరం జన వికాస సంస్థ మండల కోఆర్డినేటర్ గంధసిరి ఉపేంద్ర మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి సామాజిక బాధ్యత అని అన్నారు. ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వైద్య శిబిరంలో 150 మందిని పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు కీర్తి, అశ్విని,సంస్థ సహ కోఆర్డినేటర్స్ జుజ్జూరి ఉపేంద్ర దోనికెన ఉపేంద్ర,ఆశా కార్యకర్త నసీమా,గ్రూప్ లీడర్లు మునెమ్మ,సుజాత, బుజ్జి,సత్తెమ్మ,పాల్గొన్నారు.

### నూతన గృహప్రవేశ వేడుకలలో పాల్గొన్న పోపా అధ్యక్షులు డాక్టర్ రాజేశ్వర ప్రసాద్



పరకాల రూరల్, నవంబర్ 6 ,మేజర్ న్యూస్:పద్మశాలి సేవా సంఘం ట్రస్ట్ బోర్డు ప్రధాన కార్యదర్శి చిదురాల దేవేందర్ నూతన గృహ ప్రవేశ వేడుకలలో పోపా అధ్యక్షుడు, లలిత సంస్థల అధినేత డాక్టర్ రాజేశ్వర ప్రసాద్, పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు బాసాని దయాకర్, మార్కండేయ ఫైనాన్స్ చిట్ ఫండ్ అధ్యక్షుడు రాచర్ల అశోక్, పోపా ప్రధాన కార్యదర్శి దుంపేటి నాగరాజు, రాచర్ల శ్రీధర్ తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

### కొనోఫోర కొమ్మకుళ్లు తెగులును ఆదిలోనే అరికట్టాలి



మహబూబాబాద్, నవంబర్ 06, మేజర్ న్యూస్ (సూర్య):-మల్యాల లో మిరప మరియు టమాటో సాగు చేస్తున్న రైతుల ఉద్యాన క్షేత్రాలను ఉద్యాన పరిశోధన స్థానం శాస్త్రవేత్త నాగరాజు సందర్శించి మిరప తోటలో వస్తున్న కుళ్ళు కొమ్మ కుళ్ళు తెగులు మరియు లద్దె పురుగును గుర్తించి వాటి నివారణ చర్యలను రైతులకు తెలియజేశారు. ఇప్పుడున్న వాతావరణ పరిస్థితుల్లో కొమ్మకుళ్ళు తెగులు వేగంగా వ్యాపించే అవకాశం ఉన్నందున తొలి దశలోనే వాటిని సరైన మందులు వాడుతూ క్షేత్ర పరిశుభ్రత పాటిస్తే తెగుళ్ల ద్వారా వచ్చే నష్టాన్ని అరికట్టగలమని తెలియజేశారు. కొనోఫోర కొమ్మ కుళ్ళు తెగులు నివారణకు ప్రోపి కొనజోల్ ఒక లీటర్ కి అర ఎంఎల్ లేదా హెక్సకొనజోల్ లేదా డైఫెనకొనజోల్ ఒక లీటర్ కి అర మిల్లీలీటర్ కలిపి పిచికారి చేయాలని తెలిపారు. టమాటాలో కాయ తొలచే పురుగు నివారణకు ఇమామెక్టిన్ బెంజోయేట్ 10 లీటర్ల నీటిలో నాలుగు మిల్లీలీటర్ల మందు కలిపి పిచికారి చేయాలని లింగాకర్షక బుట్టలను ఏర్పాటు చేయాలని రైతులకు సూచించారు. టమాటో మొక్కలను భూమి తాకేలా కొమ్మలను ఉంచరాదని స్టేకింగ్ విధానాన్ని అనుసరిస్తే చీడపీడలను సమర్థవంతంగా ఎదుర్కొని మంచిగ దిగుబడి సాధించవచ్చని తెలియజేశారు.

### విద్యార్థులకు బిస్కెట్లు జ్యూస్ పంపిణీ చేసిన దామరవంచ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు భూక్య పద్మ



గూడూరు నవంబర్ 6: మేజర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో సుమారు 427 మంది విద్యార్థులకు దామరవంచ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు భూక్య పద్మ భద్రునాయక్ బిస్కెట్లు పంపిణీ చేసి తమ మంచి మనసును చాటుకున్నారు. కాగా గతంలో ఈ మహిళ మండల అధ్యక్షురాలు అనేక సంక్షేమ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ ఎక్కడైనా ఎవరికైనా బాధ వస్తే నేనున్నానని అభయమిస్తూ ప్రజలకు చేరువవుతున్నారు. గతంలో సైతం పలు కార్యక్రమాల్లో పాల్గొని ఆర్థిక సహాయం విద్యార్థులకు వివిధ రకాల కిట్ల పంపిణీ పంపిణీ చేసి నిజమైన రాజకీయ నాయకులు ప్రజలతో మమేకం ఉంటారని నిరూపించారు. కాగా దామరవంచ గ్రామ పార్టీ అధ్యక్షురాలు చేస్తున్న సాంఘిక సంక్షేమ కార్యక్రమాలను చూసి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పొగడ్తలతో ముంచెత్తుతున్నారు.

## కుంకుమేశ్వర స్వామి దేవాలయంలో మహా అన్నదానం

### అన్నదానం చేసిన మున్సిపాలిటీ వార్డ్ ఆఫీసర్స్



పరకాల రూరల్, నవంబర్ 06, మేజర్ న్యూస్:పరకాల పట్టణ కేంద్రంలోని ప్రముఖ శైవ క్షేత్రమైన శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం పరకాల పురపాలక సంఘం వార్డు ఆఫీసర్స్ మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కుంకుమమేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు అన్నప్రసాధన వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ జూనియర్ అసిస్టెంట్ గంజి వెంకటరెడ్డి, వార్డ్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ బోయినపల్లి వెంకన్నతోనే వెన్నారం గ్రామం అభివృద్ధి

### మాజీ వార్డ్ సభ్యులు

### అనపర్తి సైదులు,వలదాసు ఉపేందర్

### సోంత గూటికి వార్డు సభ్యులు



డోర్నకల్ నవంబర్ 06: మేజర్ న్యూస్ (సూర్య)డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్, బిఆర్ఎస్ పార్టీ మానుకోట జిల్లా అధ్యక్షురాలు ఎంపీ మాలోత్ కవిత ,సహాయ సహకారాలతో డోర్నకల్ మండలం వెన్నారం గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేసిన ఘనత మాజీ సర్పంచ్ బోయినపల్లి.వెంకన్నకి దక్కిందని ఆ గ్రామంలోని మూడో వార్డు మెంబర్ వలదాసు ఉపేందర్,ఎనిమిదో వార్డ్ మెంబర్ అనపర్తి.సైదులు అన్నారు.మాజీ సర్పంచ్ వెంకన్న ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకొని సొంతగూటికి చేరుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ కొంతమంది చెప్పుడు మాటలు విని తల్లి లాంటి బిఆర్ఎస్ పార్టీని వీడి వెళ్ళామని గ్రామాలు అభివృద్ధి చెందలంటే మరోసారి బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని గత ఐదు సంవత్సరాలుగా వెన్నారం గ్రామ అభివృద్ధికి సర్పంచ్ తో పాటు సేవలందించామని గ్రామంలోని ప్రజలకు తమ పనితనం, పట్టుదల తెలుసొని ప్రతి కార్యకర్తను ప్రతి ఒక్కరని కంటికి రెప్పలా కాపాడే బాధ్యత మాదని మాయమాటలు నమ్మి మోసపోవద్దని తెలిపారు.

## శివయ్యకు వెండి కోరమీసాలు సమర్పణ



మరిపెడ,నవంబర్ 06,మేజర్ న్యూస్(సూర్య):మరిపెడ పట్టణ శివారులోని భ్రమరాంభ సమేత శ్రీ మల్లికార్జున స్వామి సహిత హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలోని శివలింగానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు వాస్తవ్యులు రుద్రాక్షల లీలా కుమార్,శోభారాణి దంపతులు వెండి కోర మీసాలను,నామాలు, కళ్ళను బహుకరించారు.గతంలో ఈఆలయంలో తాము కోరిన కోర్కెలు నెరవేరడంతో స్వామి వారి మొక్కును బుదవారం చెల్లించుకున్నట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు బుక్కమటం నవీన్ ఆద్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొంపెల్లి సురేందర్ రెడ్డి,కార్యదర్శి దుబ్బాక లక్ష్మారెడ్డి, కోశాధికారి ధూగుంట్ల వెంకన్న,బొమ్మనపల్లి రమేష్, శీలమంతుల వీరభద్రమ్,శివయ్య,చెన్నూరి మహేష్ పాల్గొన్నారు.

# పింగిలి శ్రీపాల్ రెడ్డిని గెలిపించండి






### మంచి పిఆర్సిని ఇప్పిస్తాం

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి

పరకాల రూరల్, నవంబర్ 06 ,మేజర్ న్యూస్:ఎమ్మెల్సీ అభ్యర్థి పింగిలి శ్రీపాల్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపిస్తే మంచి పిఆర్సిని ఇప్పించటమే కాకుండా,ఏకీకృత సర్వీస్ రూల్స్ సాధించి, ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించే విధంగా పీఆర్టీయూ సంఘం కృషి చేయడం జరుగుతోందని పీఆర్టీయూ టిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుల్గం దామోదర్ రెడ్డి అన్నారు. వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పింగిలి శ్రీపాల్ రెడ్డి గెలుపు కొరుతూ బుధవారం నడికూడ మండలం కంటాత్మకూర్, కౌకొండ, నడికూడ, రాయపర్తి, వరికోల్, నార్లాపూర్, చర్లపల్లి ఉన్నత పాఠశాలలలో ప్రచారం నిర్వహించారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల కోసం పని చేస్తు పీఆర్టీయు తరుపున పోటీలో ఉన్న శ్రీపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పలిత శ్రీహరి మాట్లాడుతూ ఉపాధ్యాయుల ఆత్మగౌరవం కాపాడే సంఘం , అనేక జీవో లు సాధించిన సంఘం అని అలాంటి సంఘం తరపున ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పింగిలి శ్రీపాల్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. నడికూడ మండల శాఖ అధ్యక్షులు అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ మన ప్రాంత వాసి, వరంగల్ ముద్దుబిడ్డ, ఉపాధ్యాయుల పక్షపాతి పింగిలి శ్రీపాల్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ఉపాధ్యాయులను కోరారు.కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుల్గం దామోదర్ రెడ్డి, హనుమకొండ జిల్లా, ప్రధాన కార్యదర్శి పలిత శ్రీహరి, పీఆర్టీయూ మండల అధ్యక్షుడు అచ్చ సుదర్శన్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గొట్టేముక్కుల శ్రీనివాస్ రెడ్డి, మోడెం రాజేందర్ బాబు, నన్నేసాహెబ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరుగు శంకర్, జిల్లా కార్యదర్శి శరత్ గౌడ్ పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలి

### ఎంఈఓ కాలేరు యాదగిరి

కేసముద్రం,నవంబర్ 6, మేజర్ న్యూస్ (సూర్య): విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి అన్నారు.ఎంపీ యుపీఎస్ అన్నారం పాఠశాల విద్యార్థులకు పాఠశాల పూర్వ ప్రధానోపాధ్యాయులు మడుపు రవీందర్ బహుకరించిన టై, బెల్టులను కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఈఓ కాలేరు యాదగిరి,తాళ్లపూసపల్లి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య,యుపిఎస్ అన్నారం ప్రధానోపాధ్యాయులు బత్తుల శ్రీధర్ చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ యాదగిరి మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యసాధనకు నిరంతరం కృషి చేయాలని అన్నారు.

**సేవా భావం పెంపొందించుకోవాలి**

**.స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం. కోట కనకయ్య**

ప్రతి ఒక్కరూ సేవాభావం పెంపొందించుకోవాలని తాళ్లపూస పల్లి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య అన్నారు. యుపీఎస్ అన్నారం పాఠశాలలో నిర్వహించిన టై,బెల్టుల పంపిణీ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం కోట కనకయ్య మాట్లాడుతూ.. విద్యార్థులు చక్కగా చదువుకొని తల్లిదండ్రుల కలలు సాకారం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస శర్మ, ఘనపురం భద్రయ్య, సోని, సత్యనారాయణ వట్నాల, దీపిక ,రత్నకుమారి, మహేందర్ లు పాల్గొన్నారు.



# సైబర్ మోసాలకు గురికావద్దు



### ఎస్ఐ మురళీధర్ రాజ్.

### ఎస్ ఐ మురళీధర్ రాజ్ ను సన్మానించిన కళాశాల అధ్యాపక బృందం

కేసముద్రం,నవంబర్ 6, మేజర్ న్యూస్ (సూర్య): విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు సైబర్ మోసాలకు గురికావద్దని కేసముద్రం ఎస్ ఐ మురళీధర్ రాజ్ అన్నారు. బుధవారం మండలంలోని కల్వల ఆదర్శ పాఠశాలలో ఎస్ ఐ మురళీధర్ రాజ్ విద్యార్థులకు సైబర్ నేరాలు, మోసాల గురించి వివరించారు.అదేవిధంగా100 నెంబర్,బాలిక సంరక్షణ,మైనర్ వ్యూహాలు,ఫేస్ బుక్, వాట్స్ ఆప్, ఇన్స్టాగ్రామ్, విద్యార్థులు వాడవద్దని, ఫోటోలు మార్ఫింగ్ చేస్తున్నందున బాలికలు ఎట్టి పరిస్థితులలో తమ ఫోటోలు డీపీ గా పెట్టవద్దని సూచించారు. ఫ విద్యార్థి దశ నుండి మంచి అలవాట్లు నేర్చుకొని ఇతరులకు తోడ్పటుగా ఉండాలని,ముఖ్యంగా విద్యార్థులు హెయిర్ స్టైల్ మార్చుకోవాలని,త్రిబుల్ రైడింగ్ చేయవద్దని ట్రిపుల్ రైడింగ్ చేస్తే చేసిన వారి తల్లిదండ్రులు జైలుకు వెళ్లే ప్రమాదం ఉందని ఎస్ ఐ తెలిపారు.పాఠశాల ఆవరణలో మా షీ టీం వారు ఎప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారు కాబట్టి మీరు చాలా జాగ్రత్తగా ఉండాల ని తెలిపారు.అనంతరం ఎస్ఐ మురళీధర్ రాజ్ ను కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం శాలువతో ఘనంగా సన్మానించారు.



# నూజివీడు సీడ్స్ వారి కొత్త రకం వరి విత్తనం సంధ్యతో సాగయిన పొలాల్లో మెగా ఫీల్డ్ విజిట్




కేసముద్రం,నవంబర్ 6, మేజర్ న్యూస్ (సూర్య):నూజివీడు సీడ్స్" వారి ఎన్ పీ-9359 -9 సంధ్య" సన్నరకం వరి విత్తనంతో రైతులు చాలా తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించొచ్చని, దీనివల్ల రైతుకు రాబడి పెరుగుతుందని నూజివీడు సీడ్స్ సెంట్రల్ తెలంగాణ రీజినల్ ఇన్‌ఛార్జ్ రమణారెడ్డి అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం మేగ్య తాండలో బుధవారం ఏర్పాటు చేసిన "మెగా ఫీల్డ్ విజిట్" లో ఆయన పాల్గొన్నారు. వ్యవసాయంలో 50 సంవత్సరాల పరిశోధన అనుభవం కలిగిన నూజివీడు సీడ్స్ లిమిటెడ్ సంస్థ, తెలంగాణ రైతుల కోసం కొత్త వరి విత్తనం "ఎన్ పీ-9359-9 సంధ్య" వరి రకాన్ని పరిచయం చేసిందని,130-135 రోజుల్లో కోతకు వచ్చే ఈ విత్తనం, చలికి ఏమాత్రం చలించని సూపర్ ఫైన్ వరి రకమని,అధిక దిగుబడితో పాటు అగ్గి తెగులును తట్టుకునే శక్తి తో ఖరీఫ్, రబీ రెండు సీజన్లకూ అనుకూలంగా ఉంటుందని అన్నారు.మేగ్య తాండలో 250 ఎకరాల్లో "ఎన్ పీ-9359 -9 సంధ్య" విత్తనం రకాన్ని సాగు చేసినట్లు రమణారెడ్డి చెప్పారు. నూజివీడు సీడ్స్ బృందం, "ఎన్ పీ-9359 -9 సంధ్య" విత్తన రకాన్ని సాగు చేసిన పొలాలకు గ్రామంలోని రైతులను తీసుకెళ్లి, విజయవంతమైన ఫలితాలను చూపించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దాదాపు 400 మంది రైతులు, నూజివీడు సీడ్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.ఎన్ పీ-9359 -9 సంధ్య" విత్తన రకంతో వరి పైరు సహజంగానే బలంగా పెరుగుతుందని, యూరియా,కాంప్లెక్స్ ఎరువుల వంటివి చాలా తక్కువ మోతాదులో అవసరమవుతాయని, "ఎన్ పీ-9359-9 సంధ్య" విత్తనంలో ఉన్న అనేక మంచి గుణాల్లో ఇది ఒకటని రమణారెడ్డి చెప్పారు. మిగిలిన సన్న రకాలతో పోలిస్తే "ఎన్ పీ-9359 -9 సంధ్య" రకానికి తెగుళ్ల బెడద చాలా తక్కువన్నారు. మిగిలిన వరి విత్తనాలతో పోలిస్తే, "ఎన్ పీ-9359-9 సంధ్య"తో దిగుబడి కూడా దాదాపు 20 శాతం పెరుగుతుందని వివరించారు.మార్కెట్‌లో రైతుకు ఒక్కో బస్తాకు రూ.100 నుంచి రూ.200 వరకు ఎక్కువ మిగులుతుందని వెల్లడించారు. తక్కువ పెట్టుబడి,ఎక్కువ దిగుబడి, మరింత రాబడి" కోసం "ఎన్ పీ-9359-9 సంధ్య" విత్తనం వేసుకోవాలని రమణారెడ్డి రైతులకు సూచించారు.రైతులకు ఏ ప్రాంతంలో ఏ వెరైటీలు అవసరం, ఏ వాతావరణ పరిస్థితుల కోసం ఎలాంటి బలమైన రకం ఉండాలి, నాణ్యమైన అధిక దిగుబడి ఇచ్చేందుకు ఎలాంటి వంగడం అవసరం అనే విషయాలపై నూజివీడు సీడ్స్‌లో ఎప్పుడూ పరిశోధనలు జరుగుతూనే ఉంటాయని రమణారెడ్డి చెప్పారు.పరిశోధనల్లో అభివృద్ధి చేసిన "ఎన్ పీ-9359 -9 సంధ్య"వంటి విత్తనాలను మార్కెట్‌లోకి తీసుకురావడానికి కనీసం ఐదేళ్లు పడుతుందని వివరించారు. ఈ ఐదేళ్లు కంపెనీలో అంతర్గతంగా సాగు చేసి ఫలితాలను అధ్యయనం చేస్తామన్నారు. ఆ తర్వాత, శాంపిల్స్ రూపంలో కొందరు రైతులకు ఇచ్చి, పైరు పెరుగుదల,దిగుబడిని మరో రెండేళ్ల పాటు నిశితంగా పరిశీలిస్తామన్నారు. "ఎన్ పీ-9359-9 సంధ్య" రకం మార్కెట్‌లోకి వచ్చి ఇది మూడో సంవత్సరమని రమణారెడ్డి వెల్లడించారు. తొలి ఏడాది 10 మంది రైతులకు శాంపిల్స్ రూపంలో ఇచ్చామన్నారు. విత్తనం పనితీరు బాగుండడంతో రెండో సంవత్సరం మరికొందరికి ఇచ్చి సాగు చేయించామన్నారు.వాళ్ల దగ్గర కూడా మంచి ఫలితాలు రావడంతో "ఎన్ పీ-9359 -9 సంధ్య" విత్తనాన్ని పూర్తిస్థాయిలో మార్కెట్‌లోకి తీసుకొచ్చామని రమణారెడ్డి చెప్పారు.ఎన్ పీ-9359-9 సంధ్య" సన్నరకం విత్తనాన్ని నూజివీడు సీడ్స్ గత రెండేళ్లుగా రైతులకు శాంపిల్‌గా ఇస్తూ వచ్చిందని, ఆశించిన ఫలితాలు వచ్చి, రైతుల మన్ననలు అందుకోవడంతో రైతులందరి కోసం విత్తనాన్ని ఈ ఏడాది నుంచి పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకొచ్చిందని ఆయన తెలిపారు.ఎన్ పీ-9359 -9 సంధ్య" సన్నరకం వరి విత్తనాన్ని ఇప్పటికే సాగు చేసిన రైతులు చెప్పిన ప్రకారం, వరి పంటకు పురుగుమందుల అవసరం చాలా తక్కువగా ఉంటుందని, తక్కువ పిచికారీలు సరిపోయాయని, సాధారణం కంటే తక్కువ ఎరువులతోనే పైరు బలంగా పెరిగిందని తెలిపారు.మెగాఫీల్డ్ విజిట్‌కు వచ్చిన రైతులు, "ఎన్ పీ-9359 -9 సంధ్య" విత్తనంతో సాగయిన పొలాల కళను, పైరు ఎదుగుదలను, నిండుగా ఉన్న వరి కంకులను చూసి ఆనందం వ్యక్తం చేశారు. నూజివీడు సీడ్స్ వారి "ఎన్ పీ-9359 -9 సంధ్య" పనితీరుపై ఏర్పాటు చేసిన మెగా ఫీల్డ్ విజిట్‌లో ముఖ్య అతిథిగా ప్రముఖ జానపద గాయని మొగిలి దుగ్గంటి కొమరమ్మ (బలగం మూవీ జానపద పాట గాయని) పాల్గొన్నారు.తన పాటలతో అలరించారు. "ఎన్ పీ 9359 -9 సంధ్య" వరి రకం విత్తనం ప్రయోజనాల గురించి సైతం ఒక చక్కటి పాట పాడి రైతుల్లో ఉత్సాహం నింపారు.

## సమతా డిగ్రీ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు



తొర్రూరు ,నవంబర్ 6 మేజర్ న్యూస్ (సూర్య )తొర్రూరు స్థానిక పట్టణ కేంద్రంలోని సమతా డిగ్రీ కళాశాల నందు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలోఈరోజు న్యాయ విజ్ఞాన సదస్సు ను నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం కళాశాల కరస్పాండెంట్ రఘునాథరెడ్డి అధ్యక్షతన ముఖ్య అతిథులుగా ఎస్ఐ రాంజీ నాయక్ , ఎఎస్ఐ ప్రభాకర్ రెడ్డి , హరిబ్రహ్మాచారి , మరియు కానిస్టేబుల్ నరసమ్మ పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ వి.వెంకన్న సార్ మాట్లాడుతూ విద్యార్థినులందరికీ సైబర్ క్రైమ్ సోషల్ మీడియా ద్వారా జరిగే ఇష్యూస్ మరియు చిన్న వయసులో జరిగే వివాహముల గురించి, వివాహం జరిగిన తర్వాత సమస్యలు గురించి వివరించడం జరిగినది.ఎస్ఐ రాంజీ నాయక్ మాట్లాడుతూ విద్యార్థినిలకు రోడ్డు భద్రత గురించి, డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలని, యువత డ్రగ్స్ మరియు మత్తు పానీయాలకు దూరంగా ఉండాలి అని సూచించారు . ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే ఒక గంటలోపు 1930 కాల్ చేసి సమాచారం ఇచ్చినట్లయితే సైబర్ నేరాల నుండి కాపాడవచ్చు అని చెప్పారు. ఈ కార్యక్రమానికి కళాశాల అధ్యాపక బృందం మరియు ఎన్ఎస్ఎస్ పిఓ రామకృష్ణ , విద్యార్థులు పాల్గొనడం జరిగినది.

## చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ ను విజయవంతం చేయండి



తొర్రూరు నవంబర్ 06 మేజర్ న్యూస్ (సూర్య )మండలంలో వివిధ ప్రభుత్వ, ప్రైవేటు మరియు రెసిడెన్షియల్ పాఠశాలలలో నేడు జనవిజ్ఞాన వేదిక తొర్రూరు మండల శాఖ ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్టును నిర్వహించనున్నట్లు మండల అధ్యక్షులు తాళ్లపల్లి రమేష్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు రాయిపెల్లి యాకయ్య గౌడ్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే వివిధ పాఠశాలలకు సీల్డ్ కవర్లలో ప్రశ్నాపత్రాలు అందించినట్లు తెలిపారు. ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రత్యేకంగా సైన్స్ ఉపాధ్యాయులు కలిసి నేడు 8,9,10 వ తరగతి పిల్లలకు ఉదయం 10 గంటల నుంచి పరీక్ష నిర్వహించాలని కోరారు. పరీక్ష అనంతరం ప్రతి తరగతిలో ప్రథమ స్థానంలో నిలిచిన వారిని గుర్తించి పాఠశాల నుండి ముగ్గురుతో కూడిన బృందాన్ని మండల స్థాయికి ఎంపిక చేయాలని అన్నారు. ఈ సైన్స్ టాలెంట్ టెస్ట్ వల్ల విద్యార్థులు చిన్న స్థాయి నుండే శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకొని సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించుకుంటారని, వారిలో ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి ఈ టాలెంట్ టెస్ట్ ఉపయోగపడుతుందన్నారు.ఈ సందర్భంగా ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు చొరవ తీసుకొని పరీక్షను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల శాఖ ప్రధాన కార్యదర్శి కోటగిరి కుమార్, కోశాధికారి ఎద్దు వెంకన్న, చెకుముకి కన్వీనర్ పులి ముత్తిలింగం తదితరులు పాల్గొన్నారు.

## బిర్యానీ హెూటల్ లో ఫుడ్ ఇన్స్ పెక్టర్ తనిఖీ



డోర్నకల్ నవంబర్06: మేజర్ న్యూస్ (సూర్య)కల్తీ అపరిశుభ్ర వాతావరణంలో ఆహారాన్ని తయారుచేస్తే హెూటలు,రెస్టారెంట్లను సీజ్ చేసి యజమానులపై కేసు నమోదు చేస్తామని జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ రోహిత్ రెడ్డి హెచ్చరించారు.మంగళవారం పట్టణంలో పలు బిర్యాని హెూటలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు.బిర్యాని సెంటర్లో వివిధ రకాల ఫుడ్ కలర్స్ ను కలిపిన మాంసం ఉత్పత్తులు,నిల్వ ఉంచిన మాంసం ద్వారా బిర్యానీలను తయారు చేస్తున్నారని ఫిర్యాదులు అందుతున్నాయని హెచ్చరించారు. బీర్యానీలను తయారు చేసే తీరును పరిశీలించారు.ఈ సంధర్భంగా జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను మాంసాన్ని హెూటల్లో వండి ప్రజలకు అందించడం ద్వారా వివిధ జబ్బులకు గురై అవకాశం ఉందని తెలిపారు. హెూటల్ యజమాణులు కచ్చితంగా ఫుడ్ సేఫ్టీ లైసెన్స్ కలిగి ఉండాలని నిబంధనలు అతిక్రమిస్తే జరిమాలతో పాటు జైలు శిక్ష కూడా పడే అవకాశం ఉందన్నారు.సెకండ్ మెయిన్ రోడ్డులోని తెలంగాణ హెూటల్ నిబంధనల ప్రకారం ప్రభుత్వ లైస్సెన్స్,ఆహార భద్రత నిబందనలు పాటించటం లేదని ఇందుకు విరుద్ధంగా ఆహార విక్రయాలు జరుగుతున్నందున హెూటల్ నిర్వహకులకు నోటీస్ అందించి జిల్లా కలెక్టర్ కార్యలయంలో వారం రోజుల్లో జవాబు ఇవ్వాలని ఆదేశించారు.

## పంట నష్ట పోయిన రైతులకు వెంటనే పరిహారం చెల్లించాలి



గార్ల నవంబర్ 6 మేజర్ న్యూస్ ( సూర్య )వరదల వలన పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్ట పరిహారం చెల్లించాలని, రైతుల రుణాలు మాఫీ చేసి, రైతు బంధు అమలు చేయాలని.ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు పారదర్శకంగా చేపట్టాలని సీపీఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న డిమాండ్ చేశారు. రామాపురం గ్రామంలో శాఖ అధ్యక్షుడు నాగరాజు అధ్యక్షతన గురువారం జరిగిన సీపీఐ గ్రామశాఖ సమావేశంలో ముఖ్య అతిధులుగా సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు కట్టేబోయిన శ్రీనివాస్ సీపీఐ పార్టీ మండల కార్యదర్శి జంపాల వెంకన్న లు పాల్గొని ప్రసంగించారు. మండలం లో భారీ వరదల కారణంగా పంట నష్టపోయిన రైతులకు మూడు నెలలు గడుస్తున్నా పరిహారం అందలేదని ప్రభుత్వం వెంటనే రైతులకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం ప్రకటించిన హామీలను అమలు చేయని పక్షంలో సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వం పై ఉద్యమానికైనా వెనకడబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దార్ల నగేష్ వెంకట నర్సమ్మ సింగు రమేష్ బాసిపంగు వీరస్వామి ఎల్లంకి సరిత చిరంజీవి నీలమ్మ లలిత తదితరులు పాల్గొన్నారు.

### మృతురాలి భౌతికదేహానికి నివాళులర్పించిన పెద్ది కృష్ణమూర్తి గౌడ్



దేవరుప్పుల నవంబర్ 06 (మేజర్ న్యూస్ సూర్య): దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబటి రమేష్, సోమన్నల తల్లి అంబటి చంద్రమ్మ ఇటీవల మరణించగా బుధవారం వారి ఇంటికి వెళ్ళి వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన దేవరుప్పుల పిఏసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్. ఈ కార్యక్రమంలో ఉప్పుల అనిల్ కుమార్ చింత మల్లయ్య కారుపోతుల మహేందర్ బబ్బూరి నర్సయ్య ఊడుగు నర్సయ్య లొడంగి ఎల్లయ్య జోగు ముత్తయ్య కారుపోతుల యాకస్వామి గోడిశాల రాజు పత్తేపురపు శేఖర్ తోటకూరి మహేష్ చిలుకూరి ఉమేష్ లోడంగి రాజు ఉప్పుల ప్రకాష్ చింత ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక మాసం సందర్భంగా భగవద్గీత ప్రచారం



వరంగల్ ప్రతినిధి నవంబర్ 6 మేజర్ న్యూస్ (సూర్య)కార్తీక మాసంను పురస్కరించుకుని త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక వరంగల్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం వరంగల్ పట్టణం లోని మండి బజార్ లో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ కార్తీక మాసంలో దీపాలు వెలిగించడం అందులోని జ్ఞానం ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి అన్నారు. మనిషి శరీరం మట్టితో సమానం అని మట్టి ప్రమిద లను వాడే వారని తెలిపారు. దీపంలో వెలిగే రెండు వత్తులు జీవాత్మ ఆత్మ ల కలయిక కు గుర్తని వత్తులు వెలిగించే నిప్పు గురువు ఇచ్చే జ్ఞానాగ్ని కి గుర్తని అన్నారు. నూనె మనిషి జీవితం కు, జన్మ కు కారణమైన కర్మ ను ఇక్కడ నూనె గా భావించాలని దీపం వెలుగుట గురువు ఇచ్చిన జ్ఞానాగ్ని ఆరిపోకుండా వెలిగేలా ఉండాలి తెలిపారు. అంటే జీవుడు ఆత్మతో యోగం అవ్వాలి అందుకే రెండు వత్తులను పెన వేసి ఉంచుతారు. రెండు వత్తులు కాలిపోవుట ప్రమిద లో నూనె అయిపోయి రెండు వత్తులు కాలి పోయినప్పుడు మట్టి ప్రమిదలను పారవేయాలి అంటే మనిషి కి కర్మ అయిపోతే చనిపోతాడు అలాగే యోగ సాధన వలన యోగాగ్నిలో కర్మ కాలిపోతే జీవాత్మ మోక్షం పొందుతాడు. మనిషి తలలో కర్మ అనే నూనె అయిపోతే ఇక జీవుడు ఆ శరీరం విడిచి పెట్టవలసిందే అపుడు ఆ దేహంలో ఇక జీవం లేదని మట్టి ప్రమిదలను మట్టి లో కలిపేవారు. ఈ కార్యక్రమంలో త్రైతసిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక వరంగల్ కమిటీ అధ్యక్షుడు సభ్యులు ఓం ప్రకాష్ ఆచారి, కిరణ్ చారి, విక్రమ చారి, నిర్మల, పద్మ, అక్షయ , రోహిణి తదితరులు పాల్గొన్నారు.



## పొలం బాటలో విద్యుత్ వినియోగంపై తగు చర్యలు తీసుకోవాలి-కరెంటు ఏఈ భార్గవి



నెల్లికుదురు నవంబర్6 మేజర్ న్యూస్(సూర్య) రైతులువిద్యుత్ వినియోగంలో మనుషులకు జంతువులకు ప్రాణహాని కలగకుండా తగుచర్యలు పాటించాలని మునిగలవీడుకరెంటు సబ్ స్టేషన్ ఏఈ భార్గవి అన్నారు. బుధవారం మండలంలోని మునిగలవీడుసబ్ స్టేషన్ పరిధిలోనిపంట పొలాలలోవిద్యుత్ శాఖ పొలంబాట కార్యక్రమాన్ని ఏఈ నిర్వహించారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలగురించిఅడిగి, సత్వరమే పరిష్కరిస్తామని భార్గవి అన్నారు. పొలంబాటలో అతిథిగా విద్యుత్ డిఈ మధుసూదన్ హాజరై మాట్లాడుతూ పంట పొలాల పరిసరాలలోచేపల వేటకోసం విద్యుత్ తీగలనుఉపయోగించకూడదని,పొలాల చుట్టూ ఉండే ఫెన్సింగ్ కివిద్యుత్ని సరఫరా చేయొద్దని సూచించారు.స్వతహాగాట్రాన్స్ఫార్మర్ వద్ద ఫీజు లైన్లువేయకూడదని లైన్‌మెన్‌కి సమాచారం అందించాలని అన్నారు.ఫోన్ చేసినప్పటికీ వారు స్పందించక పోతే టోల్ ఫ్రీ1912 నెంబర్ కిసమాచారం అందివ్వాలని సూచించారు.రైతులందరూ ఈ జాగ్రత్తలు పాటిస్తూవిద్యుత్ వినియోగించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు.

## డివిజన్ లో మొదలైన ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే



వరంగల్ ప్రతినిధి నవంబర్6 మేజర్ న్యూస్(సూర్య)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ మరియు కుల లెక్కల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో భాగంగా 43వ డివిజన్లోని మామునూరు గ్రామంలో స్థానిక కార్పొరేటర్ ఈదురు అరుణ విక్టర్ సర్వే అధికారులతో కలిసి కులగణ సర్వేను ప్రారంభించినారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ175 కుటుంబాలు ఒక్క బ్లాకు గా వర్గీకరణ చేసి ప్రతి పదిమంది ఎనిమినేటర్ల కు ఒక పరిశీలకుడు సూపర్వైజర్ గా సమాచారం సేకరించి రోజు10 కుటుంబాలు సర్వే చేసి సమాచారం సేకరించి కంప్యూటరీకరణ చేసి ఈనెల 30వ తేదీ వరకు సర్వే పూర్తి చేయవలెనని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో 43వ డివిజన్లోని సూపర్వైజర్లుఎండి.గాఫూర్,స్వర్ణలత,మానస, ఎన్యుమరేటర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు గంట సత్యనారాయణ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు చింత ప్రకాష్,జిల్లా ప్రధాన కార్యదర్శి కొమురెల్లి యాదవ్,ఖిలా వరంగల్ మండల అధ్యక్షులు వడ్డేపల్లి ప్రకాష్. జన్ను గణేష్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కలకోట్ల రవీందర్,జిల్లా చేనేత రాష్ట్ర కార్యదర్శి ఊరుకొండ నాగేష్ మాజీ డివిజన్ అధ్యక్షులు అక్కపల్లి స్పందన్ గౌడ్,కలకోట్ల భాస్కర్,జి డబ్ల్యూ ఎం సి సానిటరీ ఇన్ స్పెక్టర్ కరుణాకర్ జవాన్లు సింగారపు కృష్ణ,చింత కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలును ప్రారంభించిన డిఆర్డిఓ పిడి నాగ పద్మజ





ధర్మసాగర్ నవంబర్ 6 (మేజర్ న్యూస్) హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం దేవుని గ్రామంలో డిఆర్డిఓ పిడి నాగ పద్మజ బుధవారం మరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీడితోపాటు ఎంపీడీవో కే అనిల్ కుమార్, ఎంపీఓ అఫ్జల్, ఏపీవో సంపత్, ఏపీఎం అనిత తదితరులు పాల్గొన్నారు

## ఏజెన్సీ ప్రాంతంలో జర్నలిస్ట్ లకు ఇళ్ల స్థలంతో పాటుగా ఇండ్లు మంజూరు చేయాలి



గార్ల నవంబర్ 6 మేజర్ న్యూస్ ( సూర్య )ఏజెన్సీ ప్రాంతంలో జర్నలిస్ట్ లకు ఇండ్ల స్థలంతో పాటుగా ఇండ్లు మంజూరు చేయాలని టిడబ్ల్యూజేఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు లావుడ్యా రాము నాయక్ అన్నారు.బుధవారం గార్ల మండల కేంద్రం లో డోర్నకల్ బయ్యారం మండలాల ట్రైబల్ జర్నలిస్ట్ సమావేశం లో ఆయన పాల్గొని మాట్లాడారు.ఏజెన్సీ ప్రాంతం లో పని చేస్తున్నా ట్రైబల్ జర్నలిస్ట్ లకు ఐటీడీఏ ఆధ్వర్యంలో ఆర్థికంగా చేయూత అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. వర్కింగ్ జర్నలిస్ట్ లకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలన్నారు.ఈ కార్యక్రమం లో టిడబ్ల్యూజెఏ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తేజవత్ రవి నాయక్ బానోత్ లక్ష్మణ్ నాయక్ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు గుగులోత్ మహేందర్ రాష్ట్ర నాయకులు నరేష్ నాయక్ జిల్లా సహాయ కార్యదర్శి యువరాజ్ నాయక్ ఉపాధ్యక్షుడు శాంతి నాయక్ నాయకులు తరుణ్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వోలం జనార్ధన్, నీలిమ,ఆకాశ్ ల 24వ, వర్ధంతి



కేసముద్రం, నవంబర్ 6, మేజర్ న్యూస్ (సూర్య)కేసముద్రం మండల కేంద్రానికి చెందిన వోలం బుచ్చిలింగం, సువర్ణం దంపతుల చిన్న కుమారుడు వోలం జనార్ధన్ అమెరికాలో స్థిరపడి కేసముద్రం వచ్చి తిరిగి అమెరికాకు వెళుతున్న క్రమంలో 2000 సంత్సరంలో జరిగిన విమాన ప్రమాదంలో వోలం జనార్ధన్ , నీలిమ,ఆకాశ్ లు మృత్యువాత పడ్డారు. ఈ నేపథ్యంలో ప్రతీ ఏడు వారి జ్ఞాపకర్థంగా జనార్ధన్ తల్లితండ్రులు వోలం బుచ్చిలింగం, సువర్ణం దంపతులు, పెద్ద కుమారుడు శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారుఈ క్రమంలో వోలం జనార్ధన్, నీలిమ, ఆకాష్ ల 24వ, వర్ధంతి సందర్భంగా బుధవారం కేసముద్రం స్టేషన్ జడ్పీఎస్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో బంధు, మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## మేయర్ ను కలిసిన బల్దియా సెక్రటరీ అలివేలు



వరంగల్ ప్రతినిధి నవంబర్6 మేజర్ న్యూస్(సూర్య)జీ డబ్ల్యు ఎం సి లో ఇటీవల సెక్రటరీగా నియమితులైన లక్క అలివేలు బుదవారం నాడు నగర మేయర్ గుండు సుధారాణి ని ప్రధాన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.ఈ సందర్భంగా మేయర్ సెక్రటరీ కి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బల్దియా లోని పలు విషయాల ను చర్చించారు.

## సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

**- స్టిక్కరింగ్ తప్పని సరిగా వేయాలి**

**- మానుకోట జడ్పీ సీఈవో పురుషోత్తం**



మరిపెడ,నవంబర్ 06,మేజర్ న్యూస్(సూర్య):సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్భంధీగా నిర్వహించాలని,ప్రతి ఇంటికి తప్పకుండా స్టిక్కరింగ్ వేయాలని జిల్లా జడ్పీ సీఈవో పురషోత్తం సూచించారు. బుధవారం ఆయన మరిపెడ మండలంలోని అబ్బయిపాలెం గ్రామంలో నిర్వహిస్తున్న సర్వేను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎన్యుమరేటర్స్ కు పలు సలహాలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రణాళిక ప్రకారం సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు.మూడు రోజులు కుటుంబాలు,ఇంటి నెంబర్లు,గ్రామం,వార్డు, కుటుంబాల సంఖ్య,ఇంటింటి స్టిక్కరింగ్ చేసి ప్రాథమిక సమాచారం సేకరిస్తారని, అనంతరం పూర్తి సర్వే ఈ నెల 9 తేదీ నుంచి సర్వే ప్రారంభమవుతుందని తెలిపారు.ఆయన వెంట డిప్యూటీ సీఈవో నర్మద, ఎన్యూమరేటర్లు పాల్గొన్నారు.

## వివాహ మహెూత్సవంలో పాల్గొనాలని

## బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ కు ఆహ్వానం



దేవరుప్పుల నవంబర్ 06 (మేజర్ న్యూస్ సూర్య):దేవరుప్పుల మండలంలోని బంజర గ్రామానికి చెందిన జిగరి రాములు – రేణుక దంపతుల కుమార్తె శిరీష వివాహం శుక్రవారం లింగాలఘనపురం మండల పరిధి వడిచర్ల నక్షత్ర గార్డెన్స్ లో నిర్వహిస్తున్నామని వివాహ మహెూత్సవ కార్యక్రమానికి బీఆర్ఎస్ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాలని వివాహ ఆహ్వాన పత్రికను ఆయనకు అందజేసి ఆహ్వానించామని తెలిపారు. ఆహ్వాన పత్రికను అందజేసిన వారిలో దేవర చిన్న సోమయ్య నాయకపు శేఖర్ నల్ల ఉమేష్ బోరేం నరేందర్ రెడ్డి కారుపోతుల సత్తయ్య తదితరులు ఉన్నారు.

# హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్ పార్థివదేహానికి నివాళులు



**- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

దేవరుప్పుల నవంబర్ 06 (మేజర్ న్యూస్ సూర్య):దేవరుప్పుల మండలంలోని మాధాపురం గ్రామానికి చెందిన ఇస్తారి రాజశేఖర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మేల్ హెల్త్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తిస్తున్నాడు. కాగా కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించగా బుధవారం రాజశేఖర్ పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమంలో వారి వెంట బీఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు బస్వ మల్లేశం మాజీ ఎంపీపీ కొల్లూరి సోమయ్య ప్రధాన కార్యదర్శి చింత రవి వర్కింగ్ ప్రెసిడెంట్ రాంసింగ్ నాయక్ మండల ముఖ్య నాయకులు ఏల సుందర్ నాయకులు జేరిపోతుల సాయిలు జోగు సోమనర్సయ్య భానోత్ రాజన్న నాయక్ దుబ్బాక రత్నాకర్ రెడ్డి నక్క రమేష్ చిలుకాని రాజు అనంతోజు సోమయ్య గొడిశాల నరసయ్య చింత పరుశు రాములు జోగు ప్రదీప్ పార్టీ నాయకులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.



# ఆసుపత్రులలో హెల్త్ కార్డు పని చేయాలి

**- పెన్షనర్ల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి**

**- నాలుగు డీఏల బకాయిలు చెల్లించాలి**

**- టీజీ ఆర్టీసీలో సీనియర్ కోటా కింద 50 శాతం రాయితీ ఇవ్వాలి**

**- విశ్రాంత ఉద్యోగుల మరిపెడ మండల అధ్యక్షుడు గాదె అశోక్ రెడ్డి**



మరిపెడ,నవంబర్ 06,మేజర్ న్యూస్(సూర్య):ఏళ్ల తరబడి పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని, తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని విశ్రాంత ఉద్యోగుల మరిపెడ మండల అధ్యక్షుడు గాదె అశోక్ రెడ్డి కోరారు.ప్రభుత్వం వెంటనే స్పందించి తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ బుధవారం మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని ఎస్టీవో కార్యాలయం ఎదుట నిరసన తెలిపి స్థానిక తహసీల్దార్ సైదులకు వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా అశోక్ రెడ్డి మాట్లాడుతూ అన్ని ఆస్పత్రుల్లో హెల్త్ కార్డు పని చేయాలి,నాలుగు డీఏ బకాయిలు వెంటనే చెల్లించాలి,పీఆర్సీ ప్రకటించాలి,మెడికల్ బిల్స్ కూడా వెనువెంటనే అందేలా చర్యలు తీసుకోవాన్నారు. ఏరియర్స్ ను కూడా క్లీయర్ చేయాలని,టీజీ ఆర్టీసీలో సీనియర్ కోటా కింద 50 శాతం రాయితీ ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గోడిశాల వీరయ్య, గౌరవ అధ్యక్షుడు వై రామ్మూర్తి,కోశాధికారి సీహెచ్ కొమురయ్య,కార్యదర్శి జి. వెంకన్న, ఏసుదాసు, ఉపాధ్యక్షులు షేక్ మదార్, కార్యవర్గ సభ్యులు బీ. వెంకన్న,బాల్యానాయక్, ప్రేమలత,ఉషప్రియ,ఆర్. కమల,జి.మణి,తొర్రురు మండలానికి చెందిన వెంకటాచారి,రమేష్, నర్సింహులపేటకు చెందిన తహర్,భిక్షపతి పాల్గొన్నారు

# కళ్యాణలక్ష్మీ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే గండ్ర



మొగుళ్ల పల్లి నవంబర్ 6 మేజర్ న్యూస్ (సూర్య )మొగుళ్లపల్లి మండలలోని 64 మందికి షాది ముబారక్ పథకం కింద కళ్యాణ లక్ష్మి చెక్కులను భూపాల పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే సత్యనారాయణరావు అందజేశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద ప్రజలకు ఎంతో అండగా కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ నిలుస్తుందని తెలిపారు. ఈ పథకం ప్రజా ప్రభుత్వంలో నేరుగా లబ్ధిదారులకే సంక్షేమ పథకాలు అందుతున్నట్లుతెలిపారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకంతో రాష్ట్రంలోని ఎంతో మంది పేద, నిరుపేద కుటుంబాలకు ఆడపిల్లల పెళ్లిళ్లకు భారం తగ్గిందని గుర్తుచేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఆర్టీసీ బస్సులల్లో ఉచిత ప్రయాణాన్ని కల్పించినట్లు ఎమ్మెల్యే ఈ సందర్భంగా గుర్తుచేశారు. ప్రభుత్వం ద్వారా ఇచ్చే సబ్సిడీ గ్యాస్, రేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలను కూడా మహిళల పేర్లమీదనే పంపిణీ చేస్తామన్నారు. ప్రజాపాలన ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.

పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే.మండల కేంద్రంలో జరిగిన పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పెద్దమ్మ తల్లి దీవెనలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని పెద్దమ్మ తల్లిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మార్కెట్ వైస్ చైర్మన్ మహమ్మద్ రఫీ, జిల్లా నాయకులు ఎర్రబెల్లి పున్నం చంద్రరావు, తక్కలపల్లి రాజు, నడిగోడి రాము, బొల్లపల్లి రాములు. లింగారావు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు హనుమాండ్ల తిరుపతిరెడ్డి ప్రమాణ స్వీకార మహోత్సవానికి పార్టీ శ్రేణులు తరలి రావాలి

### - కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు



దేవరుప్పుల నవంబర్ 06 (మేజర్ న్యూస్ సూర్య):పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాలకుర్తి ఇంచార్జ్ ఝాన్సీ రాజేంద్ రెడ్డి ల ఆదేశాల మేరకు నేడు తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ గా బాధ్యతలు చేపట్టబోతున్న హనుమాండ్ల తిరుపతి రెడ్డి పాలకవర్గం తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో జరిగే ప్రమాణ స్వీకార మహోత్సవానికి దేవరుప్పుల మండల పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అనుబంధ సంఘాల నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ దేవరుప్పుల మండల పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

## ప్రతి ఇంటిని వదలకుండా సర్వే నిర్వహించాలి



పర్వతగిరి (నవంబర్ 6 )సూర్య న్యూస్ పర్వతగిరి మండలంలోని పర్వతగిరి గ్రామపంచాయతీ వద్ద సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ మరియు కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) అవగాహన సమావేశమునకు కలెక్టర్ డాక్టర్ సత్య శారద హాజరై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి సీఈవో రామ్ రెడ్డి ప్రణాళిక అధికారి హాజరై ప్రజలకు బుధవారం రోజు నుండి ప్రారంభమైన సర్వే గురించి సందేహాలను నివృత్తి చేసినారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బుధవారం రోజు నుండి 3 రోజులు ఎన్యూమరేటర్లు ఇంటింటికీ వెళ్లి స్టిక్కర్లు అంటించి ఇంటి యజమాని వివరాలు సేకరించి, 9 వ తేదీ నుండి సర్వే ప్రారంభించాలని ఆదేశించారు. ఏ ఒక్క ఇంటిని కూడా వదలకుండా సర్వే నిర్వహించాలని, ప్రతి ఒక్క కాలం నింపాలని, ఇంటి యజమాని చెప్పిన వివరాలు మాత్రమే నమోదు చేయాలని సూచించారు.అలాగే గ్రామ ప్రజలు సర్వే గురించి అడిగిన సందేహాలు నివృత్తి చేశారు. ఇట్టి సమావేశం నందు జిల్లా ప్రణాళిక అదికారి గోవిందరాజన్ ఎంపీడీవో మాలోతు శంకర్ నాయక్ ఎమ్మార్వో వెంకట స్వామి , ఎంపీఓ పాక శ్రీనివాస్ ఏపీవో సుశీల్ కుమార్, పంచాయతీ కార్యదర్శి రఘు, ఎన్యూమరేటర్లు, అంగన్వాడీ టీచర్లు , ఆశా కార్యకర్తలు, గ్రామస్థాయి అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, బి ఓ ఏ లు, గ్రామ పెద్దలు, మహిళలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# జాతీయ పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం



గీసుగొండ నవంబర్ 6 మేజర్ న్యూస్ (సూర్య)తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సంస్థ,కాళోజీ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రభుత్వేతర రంగ సంస్థ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని వివిధ రంగాలలో కృషి చేసి, సేవలందించిన వారు డిసెంబర్ 25 లోగా జాతీయ పురస్కారాలకు దరఖాస్తు చేసుకోవాలని కార్యక్రమ నిర్వహణ కమిటీ ప్రతినిధులు పోలోజు రాజ్ కుమార్,డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్,డాక్టర్ మండలి లక్ష్మణ బాబు,అద్దంకి నాగరాజు లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.పురస్కారలలో భాగంగా స్వామి వివేకానంద ఇండియన్ ఐకాన్ అవార్డ్స్,ఉమెన్స్,యూత్, స్పోర్ట్స్,స్ఫూర్తి, కీర్తి,ఇండియన్ అవార్డ్స్ తో పాటు స్వర్ణ కంకణం, తెలుగు వెలుగు నంది, తెలుగు వెలుగు జ్ఞాన బుద్ధ పూర్ణిమ అవార్డులను అందించనున్నట్లు తెలిపారు.ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక,తమిళనాడు, ఒరిస్సా,మహారాష్ట్ర,పాండిచ్చేరి రాష్ట్రాలకు చెందిన వారు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు.సాహిత్యం,రచన,కవులు, కళాకారులు, సంగీతం, నృత్యం,భరతనాట్యం,కూచిపూడి,కోలాటం, చిత్రలేఖనం,శిల్పి,నాటకం, జానపదం,మిమిక్రీ, అవధానం,విద్య, వైద్య, ఇంద్రజాలం,ముఖాభినయం, హరికథ, ఒగ్గుకథ,బుర్రకథ,రంగస్థలం కళాకారులు, వాస్తు, జ్యోతిష్యం, భక్తి,పురోహితం,యోగా, క్రీడలు, సామాజిక సేవా,షార్ట్ ఫిలిం,పర్యావరణం పరిరక్షణ,సైన్స్ అండ్ టెక్నాలజీ, డోలక్, హార్మోనియం, భజన,కళలు, వ్యవసాయం, కరాటే,మ్యాజిక్, టీవీ నాటక కళాకారులు,యువజన,మహిళ సంఘాలు ఉపాధ్యాయ,ఉద్యోగ, విద్యార్థి, గ్రామీణాభివృద్ధి తదితర రంగాలలోప్రతిభా వంతులైన వారు దరఖాస్తు చేసుకోవచ్చని నిర్వాహకులు తెలిపారు.పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం తెలంగాణలో 2025 జనవరి 11న హైదరాబాద్ లో,ఆంధ్రప్రదేశ్ లో 2025 జనవరి 19న విజయవాడలో జరుగనున్నట్లు తెలిపారు.మరిన్ని వివరాలకు 9494400158 (తెలంగాణ కార్యక్రమ ఇంచార్జ్), 8897228804 (ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం ఇంచార్జ్)నెంబర్లలో సంప్రదించాలన్నారు.

## ప్రభుత్వ పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి





### క్షేత్రస్థాయిలో జరిగిన పనుల రికార్డుల పరిశీలన

### నేషనల్ లెవెల్ మానిటరింగ్ టీం సందర్శన

దేవరుప్పుల నవంబర్ 06 (మేజర్ న్యూస్ సూర్య):దేవరుప్పుల మండలంలోని సీతారాంపురం ధరావత్ తండ గ్రామాలలో బుధవారం నేషనల్ లెవెల్ మానిటరింగ్ టీం సభ్యులు సందర్శించి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, పెన్షన్, వాటర్ షెడ్, మహిళా సంఘాల పటిష్టత, ఋణాల మంజూరు, యూనిట్లు స్థాపన, నేషనల్ సోషల్ అసిస్టెంట్ ప్రోగ్రాం, నేషనల్ రూరల్ లైవ్ లీవుడ్ ప్రోగ్రాం, కేంద్ర ప్రభుత్వ పథకాల నిర్వహణ తదితర పథకాలకు సంబంధించి గ్రామాలలో జరిగిన పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా క్షేత్రస్థాయిలో జరిగిన పనుల రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా వస్తున్న పథకాలు గ్రామస్తులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అధికారుల పనితీరుపై హర్షం వ్యక్తం చేశారు. సందర్శించిన వారిలో నేషనల్ లెవెల్ మానిటరింగ్ టీం సభ్యులు జుబేర్ కివీస్,జెస్సీ లారెన్స్, ఏపీడి చంద్రశేఖర్ డిపిఎం వినిత ఎంపీడీవో లక్ష్మీనారాయణ ఎంపీఓ సురేష్ కుమార్ ఏపీఓ శ్రీనివాస్ ఏపీఎం వెంకట్ రెడ్డి సీసీలు రామచంద్రం ఉమాదేవి వసంత సోమనారాయణ సుదర్శన్ ఎమ్.ఎస్ ప్రెసిడెంట్ నల్ల ఉమ వివోఏ లు సోమలక్ష్మి శిరీష రేణుక బద్రుపాల్ తదితరులు పాల్గొన్నారు.

### వివాహాది శుభకార్యాలకు అద్దె ప్రాతిపదికన ఆర్టీసీ బస్సులు-వి. పద్మాతి డిపో మేనేజర్



తొర్రూర్ నవంబర్ 06 మేజర్ న్యూస్ (సూర్య ) తొర్రూర్ డిపో ఆర్ టి సి %కార్తీక మాసం ప్రారంభమైన సందర్భంగా శుభకార్యాలు నిర్వహించుకునే వారి సౌకర్యం అద్దె ప్రాతిపదికన అతి తక్కువ ఛార్జితో ఎక్కువ సురక్షితంగా ఆర్టీసీ బస్సులను వినియోగించుకునే అవకాశం కల్పిస్తున్నట్లు తొర్రూర్ ఆర్టీసీ డిపో మేనేజర్ వి. పద్మావతి తెలిపారు. అంతేకాకుండా అవకాశాన్ని విహారయాత్రలకు కూడా ప్రజలు సద్వినియోగం చేసుకొని రజిత సెల్ 7032182456 నెంబర్ కు సంప్రదించవచ్చని డిపో మేనేజర్ వి. పద్మావతి కోరారు

### నేటి మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని జయప్రధం చేయండి

### పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి



తొర్రూర్ నవంబర్ 6 మేజర్ న్యూస్ (సూర్య) తొర్రూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నేడు తొర్రూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా హనుమాండ్ల తిరుపతిరెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు కోరిక బలరాం నాయక్ వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్ మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చంద్రారెడ్డి పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు అతిరథ మహారధులు హాజరవుతున్నారు కావున పాలకుర్తి నియోజకవర్గం లోని తొర్రూర్ రాయపర్తి పెద్దవంగర మండలాల కాంగ్రెస్ నాయకులు కార్య కర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రమాణ స్వీకార కార్యక్రమం విజయ వంతం చేయగలరని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల రెడ్డి యశస్విని రెడ్డి కోరినారు.

# నవచేతన పుస్తక ప్రదర్శన ప్రారంభించిన ఎంపీ కావ్య



పుస్తక పఠనంతోనే ప్రపంచ విజ్ఞానం సాధ్యం

వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య



హన్మకొండ ప్రతినిధి, నవంబర్ 06, మేజర్ న్యూస్ సూర్య:శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం ఎంత పెరిగినా పుస్తక పఠనంతో వచ్చే జ్ఞానం శాశ్వతం అని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య అన్నారు. జాతీయ పుస్తక వారోత్సవాలు, బాలల దినోత్సవం సందర్భంగా హనుమకొండ అశోకా కాంప్లెక్స్ లో ఏర్పాటు చేసిన నవచేతన పుస్తక ప్రదర్శనను ఎంపి డాక్టర్ కడియం కావ్య దంపతులు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ పుస్తక పఠనంతోనే ప్రపంచ విజ్ఞానం సాధ్యంఅవుతుందని అన్నారు. పుస్తకాలు విజ్ఞాన నేస్తాలని, సాంకేతికత ఎంతగా పెరిగినా పుస్తకాలకు ఉన్న ప్రాధాన్యత తగ్గలేదని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను,ఉపాధ్యాయులు తమ విద్యార్థులను పుస్తకాలు చదివేలా ప్రోత్సాహించాలని, పుస్తక పఠనం పెరగడం ద్వారా మెరుగైన, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని చెప్పారు. ప్రముఖ ప్రచురణ సంస్థలకు చెందిన అనేక రకాల పుస్తకాలు, ప్రపంచంలో పేరుపొందిన గొప్ప రచయితల పుస్తకాలు ఈ పుస్తక ప్రదర్శనలో అందుబాటులో ఉంచారని, ప్రత్యేక తగ్గింపు ధరలతో వీటిని పాఠకులకు అందించడం అభినందనీయమని అన్నారు. పుస్తక ప్రియులు, విద్యార్థులు, విద్యాసంస్థలు, గ్రంథాలయాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, పుస్తక ప్రేమికులు పాల్గొన్నారు.

# హన్మకొండలో తొలిసారిగా సదర్ సమ్మేళనం

**ఆకర్షణీయంగా దున్నల ప్రదర్శన**

**సదర్ సంబురం లో యాదవులు**

**హాజరైన పలువురు ప్రముఖులు**

హన్మకొండ ప్రతినిధి, నవంబర్ 06, మేజర్ న్యూస్ సూర్య:హన్మకొండలో తొలిసారిగా సదర్ సమ్మేళనం ఘనం గా జరిగింది. హనుమకొండలోని ఆర్టీసి డిపో ఎదుట నిర్వహించిన సదర్ సమ్మేళన కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య , రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ , పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....వందల సంవత్సరాల నుంచి సదర్ఋ యాదవులు ఎంతో ఘనంగా నిర్వహిస్తూ వస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సదర్ పండుగను అధికారికంగా గుర్తిస్తూ జీఓ జారీ చేసారన్నారు. ఈ సదర్‌ను అన్ని వర్గాల ప్రజలు ఎంతో ఆదరిస్తున్నారని పేర్కొన్నారు. మొదటిసారి వరంగల్ లో ఈసదర్ ఉత్సవాలు జరుపుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో ఈ ఉత్సవాలను పెద్ద ఎత్తున జరుపుకుందాం అన్నారు. శ్రీ కృష్ణుని వారసులైన యాదవులు దీపావళి పండుగ తర్వాత ప్రతి సంవత్సరం ఈ సదర్ ను ఎంతో ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని వివరించారు. సదర్ ఉత్సవాల సందర్భంగా నిర్వహించే దున్నపోతుల విన్యాసాలను చూసేందుకు అన్ని వర్గాల



ప్రజలు పెద్ద ఎత్తున వస్తారని తెలిపారు.

**సదర్ ప్రదర్శన అనగా**

గేదెలను పూల దండలతో అలంకరించి, కొమ్ములు పూసి, వీధుల గుండా ఊరేగిస్తారు, తరచూ తీన్ మార్ స్పెషల్ యాదవ్ బ్యాండ్ శబ్దాలకు గుంపు నృత్యం చేస్తారు. జంతువులు కొన్నిసార్లు తమ వెనుక కాళ్లపై పైకి లేపడానికి ప్రోత్సహించబడతాయి.సదర్‌ను స్వర్గీయ సలంద్రి న్యాయం చౌదరి మల్లయ్య యాదవ్ 1946 లో హైదరాబాద్‌లోని నార్యంగూడ వైసీఎమ్ఏ లో ప్రారంభించారు. నారాయణగూడ వైసీఎమ్ఏ సదర్ 1946 నుండి ఇప్పటి వరకు దాని వ్యవస్థాపకుడు స్వర్గీయ సలంద్రి న్యాయం చౌదరి మల్లయ్య



యాదవ్ తరువాత అతని కుటుంబ సభ్యులచే ఏటా నిరంతరాయంగా నిర్వహించబడింది. హైదరాబాద్ లోనే జరిగే సదర్ దున్నల ప్రదర్శన మొదటి సారి హన్మకొండ లో జరపడం పట్ల యాదవులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా అతిథులను నిర్వహకులు శాలువాతో ఘనంగా సన్మానించి మెమెంటో లను అందజేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శివరాజ్ యాదవ్, బంక సంపత్ యాదవ్, కార్పొరేటర్ లు జక్కుల రమదేవి-రవి యాదవ్, బంక అశోక్ యాదవ్, కాంగ్రెస్ జిల్లా మహిళ అధ్యక్షురాలు బంక సరళ యాదవ్, ప్రజలు పాల్గొన్నారు.

# మూఢ నమ్మకాలను విశ్వసించవద్దు-ఎస్ఐ సురేష్





నర్సింహులపేట,నవంబర్06 సూర్య మేజర్ న్యూస్.మూఢ నమ్మకాలను విశ్వసించవద్దని నర్సింహులపేట ఎస్ఐ సురేష్ అన్నారు.బుధవారం మండలంలోని రామన్నగూడెం గ్రామంలో పోలీసు జాగృతి కళాబృందం వారిచే కళాజాత ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక ఎస్సై సురేష్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ రామ్ నాద్ కేకన్ ఆదేశాల మేరకు కళాజాత ప్రదర్శన నిర్వహించామని తెలిపారు.పోలీసు జాగృతి కళాబృందం సభ్యులు ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని,వివిధ అంశాలపై ప్రదర్శన నిర్వహించారు.డయల్ 100,మూఢ నమ్మకాలు,సీసీ కెమెరాల ఉపయోగాలు,చైన్ స్నాచింగ్,సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.యువత మద్యం మత్తులో తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని పోలీసులు సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది,కళాజాత బృందం సభ్యులు సతీష్,తిరుపతి,పాషా, తదితరులు పాల్గొన్నారు.